www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 83 శుక్రవారం, ఆగస్టు 07, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

**అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం**

**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్టు 6 :** తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ పక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ

మిగతా2లో...

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

**● నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక ● రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు ● బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి ఆనందం**



**మంచిర్యాల,ఆగస్టు 6:** సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపుర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా2లో...



## సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**


**హైదరాబాద్,ఆగస్టు 6 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా2లో...

## కృష్ణా నీటి వాటాలను తేల్చండి

**అమరావతి,ఆగస్టు 6 :** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ ఎంబీ) ఛైర్మన్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. కృష్ణా జలాల అంశంపై చర్చించేం దుకు బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోరారు. శ్రీశైలం, సాగర్‌లో అందుబాటులో ఉన్న నీటిలో ఏపీ,

మిగతా2లో...




**- బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని కోరిన ఎపి**

## అగ్ని-4 పరీక్ష విజయవంతం

**భువనేశ్వర్,ఆగస్టు 6 :** భారత్ మరో కీలక క్షిపణి పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది. అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ పరీక్షా కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించినట్లు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం (ఆగస్టు 6) వెల్లడించింది ఈ ప్రయోగాన్ని స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో

మిగతా2లో...



## విద్య వ్యాపార వస్తువుగా మారింది

- ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు
- నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు
- క్యా బోల్తీ పబ్లిక్ పేరిట...దేశ వ్యాప్త పర్యటనలు
- ప్రెజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం
- కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే



**ముంబై,ఆగస్టు 6 :**కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్' అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి

మిగతా2లో...



## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

- రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 :**ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ. 23,731 కోట్ల '

మిగతా2లో...

## తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

**● కెసిఆర్ పట్టుదలపై నమ్మకంతో వెన్నంటి వచ్చారు**

**● జయంతి సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్**



**హైదరాబాద్,ఆగస్టు 6 :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌కు మించి దక్షత, కమిట్‌మెంట్, తెలంగాణ సాధించాలనే మొండితనం ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి.. నేను మీ వెంబడి నడుస్తా అని అనేవారని, ఆయన మొహమాటం కూడా పడేది కాదని గుర్తు చేసుకున్నారు.దేవేందర్ గౌడ్ పార్టీ పెడితే వెళ్లి మీరు పోవొద్దు సార్ కేసీఆర్‌తో అసోసియేట్ అయి ఉన్నరని అంటే జయశంకర్ సార్ ఒక మాట చెప్పిండు.. ఎన్ని పార్టీలు వస్తే అంత మంచిది ఏం కాదు.. తెలంగాణ రాష్ట్రం రావాలే.. ఆ రాష్ట్రం వచ్చే క్రమంలో

మిగతా2లో...

## ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

**- గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి**



**ఖమ్మం,ఆగస్టు 6 :**ల్లా ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందజేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి నెలకు నిర్ణీత ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పథకం ద్వారా వృద్ధులు, విధవలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ. 2,016 చొప్పున పింఛను అందజేస్తున్నారు. అలాగే దివ్యాంగులకు, తీవ్రమైన శారీరక రుగ్మతలు ఉన్నవారికి నెలకు రూ. 4,016 లభిస్తోంది. అంతేకాకుండా ÷ల్గ÷లేరియా బాధితులకు కూడా ప్రతి నెలా రూ. 2,016 ఆర్థిక సాయం అందుతోంది. సమగ్ర భూ సర్వే చేపట్టి 'భూ భారతి' ద్వారా లబ్ధిదారులకు డిజిటల్ మ్యాప్‌తో సహా భూమి హక్కు పత్రాలు అందజేసే బాధ్యతను

మిగతా2లో...




## విద్యార్థులతో రాహుల్ సభకు ఆటంకం

**- అనుమతి రద్దుపై మండిపడ్డ రాహుల్**



## జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,ఆగస్టు 6 :** ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ

మిగతా2లో...

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

# తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

(మొదటి పేజీ తరువాయి)

నేను వాళ్లకు తెలంగాణ కోసం స్పర్థ లేకుండా, సమాంతరంగా పనిచేయండి.. ఒకరికి ఒకరు కలహించుకోకండి.. ఎవరు చేసిన అల్టిమేట్‌గా మీరందరూ కోరుతున్నది తెలంగాణెళి కదా..చెప్పి వస్తనన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా, వారికి తాత్కాలిక భావసారూప్యత లేకపోయినా, లక్ష్యసారూప్యత ఉండాలని బలంగా వాదించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో మళ్లీ నీళ్లకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణకు సంబంధించిన 7 ప్రాజెక్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ప్రభుత్వం అడుగుతుంది. ఢిల్లీ పార్టీ చేతుల్లో జుట్టు ఉంటే వాళ్లు ఆడించినట్లే ఆడాలి. అదే తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అధికారంలో ఉంటే ఆ పరిస్థితి ఉంటుందా..? అని కేటీఆర్ అడిగారు. లోక్‌సభలో తెలంగాణ విభజనను పాకిస్తాన్‌తో పోలిస్తే ఒక్క బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ అయినా మాట్లాడిండా..? అదే మనవాడు ఉంటే గల్లా పట్టి అడిగేవాడని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 75వ సారి ఇవాళ ఆయన ఢిల్లీలో ఉన్నడు. ముఖ్యమంత్రి అయి 32 నెలలు కూడా కాలేదు.. రేపటితోనో, ఎల్లుండితోనో అవుతయి. కానీ 13 రోజులకోసారి ఢిల్లీ పోతడు.. 2,3 రోజులు అక్కడుంటడు. దేహి దేహీ అని ఈ రోజు అక్కడ యాచిస్తున్నడు. అందుకే జయశంకర్ సార్ ఢిల్లీకి సామంతులుగా ఉండొద్దు.. స్వతంత్రులుగా ఉండాలే అని కోరుకున్నరని అన్నారు. ఎన్నటికైనా స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష. తెలంగాణ కోసం ఒక స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక ఉండాలే. ఎన్నటికైనా తెలంగాణ కోసం ఎలాంటి రాజీ లేకుండా ఎవరితో కాంప్రమైజ్ కాకుండా గొంతు విప్పితే ఒక సింహం లాగా గర్జించే విధంగా కేసీఆర్ తీరుగా గొంతు ఉండాలే.. అందుకే కాంగ్రెస్‌లో కలవొద్దు అని గట్టిగా వాదించిన నాయకుడు, మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు.

# బస్తీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ

**బీసీలను మభ్యపెడుతున్న కాంగ్రెస్, బీజేపీ**

**బీసీ బిల్లుకు చట్టబద్ధత వచ్చే వరకు**

**పల్లె నుంచి ఢిల్లీ దాకా పోరాటం:**

**టీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత**

**దిల్‌సుఖ్‌నగర్,ఆగస్టు 6 :** సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ బస్తీల్లో కుస్తీ.. ఢిల్లీ గల్లీల్లో దోస్తీ చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో గురువారం టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) ఆధ్వర్యంలో 'సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ.. బీసీ రిజర్వేషన్లపై క్రెడిట్ కొడదామనుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వారా పార్లమెంట్‌లో చట్టం చేయించొచ్చని, అలా చేయకుండా బీసీలను మభ్యపెడుతున్నారని అన్నారు.

తెలంగాణలో బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికే పరిమితం చేయడం ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా అన్ని పార్టీల అగ్రవర్ణ నాయకులు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉన్నట్టే బీసీలకు కూడా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు చట్టబద్ధత వచ్చే వరకు తెలంగాణ రక్షణ సేన పల్లె నుంచి పట్టణం దాకా, హైదరాబాద్ గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరుబాట పడుతుందని స్పష్టం చేశారు.సామాజిక తెలంగాణ కోసం రాజకీయాలకతీతంగా బీసీలకు బేషరతుగా అందరూ మద్దతు తెలపాలన్నారు. సామాజిక ఉద్యమాలకు నాంది పలికిన సాహూల్ మహారాజు, సిద్ధార్థుడు, మహాత్మ జ్యోతిబా పూలే, అంబేద్కర్ తదితరుల ఆశయాల సాధన కోసం టీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. అగ్ర కులాలే కాదు అణగారిన తరగతుల్లోనూ అధిక సంపన్నులు ఉన్నారని, అయితే అటువంటి వారితో ఆయా తరగతులకు కూడా న్యాయం జరగడం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో కొంతమంది సంపన్ను లున్నా 90 శాతం మంది పేదరికం అనుభవిస్తున్నారని తెలిపారు. మైనారిటీలు, క్రైస్తవులకు హక్కులు, సంక్షేమం కోసం పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# విద్య వ్యాపార వస్తువుగా మారింది

(మొదటి పేజీ తరువాయి)

ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక ప్రకటన చేసింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోల్తీ పబ్లిక్' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించింది. ప్రజల ఆందోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. మహారాష్ట్రలో నిర్వహించిన పార్టీ ప్రధాన బృంద సమావేశం అనంతరం దీప్కే ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరఫున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతాయి' అని దీప్కే పేర్కొన్నారు. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్య అని, దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. భారతీయ కుటుంబాలకు నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోందని, అందుకే ఆ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని మీడియా వేదికగా తెలియజేశారు. ఒకటో తరగతికే ఫీజులు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఇంకా ఎక్కువే ఫీజులు ఉంటున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఆ మొత్తాన్ని ఎలా భరిస్తాయి. ఈ ఖర్చుల వల్ల ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది.

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపోయిందని దీప్కే ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రచారంలో పాల్గొనాలనుకునేవారు అధికారిక క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్‌లను మీడియా సమావేశంలో ప్రదర్శించారు. సభ్యత్వం పూర్తిగా ఉచితమని చెప్పారు. మోసపూరిత చెల్లింపు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా... ఒత్తిడి తెచ్చే సంస్థగా సీజేపీ పనిచేస్తుందని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలు ఉదయం ఒక పార్టీకి ఓటేస్తే సాయంత్రంకల్లా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు.

# విద్యార్థులతో రాహుల్ సభకు ఆటంకం

**- అనుమతి రద్దుపై మండిపడ్డ రాహుల్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో రాహుల్ గాంధీ నిర్వహించాల్సిన సమావేశానికి అనుమతి రద్దు కావడం వివాదంగా మారింది. ఆగస్టు 8న జరగాల్సిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి రెండు రోజుల ముందే వేదిక అనుమతిని రద్దు చేశారు.

ఈ కార్యక్రమం జరగాల్సిన కేపీ గ్రౌండ్ యజమాని అయిన కాయస్థ పాఠశాల ట్రస్ట్.. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను కారణంగా చూపిస్తూ అనుమతిని వెనక్కి తీసుకుంది.

'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడంపై రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తనను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తనను ఎవరూ ఆపలేరని, విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఫీజుల పెంపు, సీట్ల తగ్గింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని రాహుల్ తెలిపారు. వారి సమస్యలను వినకుండా వారిపై కేసులు పెడుతు న్నారని ఆరోపించారు.

యువత గొంతును అణచివేయడమే ప్రభుత్వ విధానమని, ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, నిరసన చేస్తే కేసులు, మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి తాను ప్రయాగ్‌రాజ్‌కు రావాలని నిర్ణయిం చుకున్నప్పటి నుంచి తన కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. విద్యార్థుల గొంతుకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యార్థులకు అండగా ఉంటానని రాహుల్ స్పష్టం చేశారు.

# కృష్ణా నీటి వాటాలను తేల్చండి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వాటాలు ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరముందని ఏపీ ప్రభుత్వం అభిప్రాయపడింది. రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. నీటి వాటాల సింగిల్ పాయింట్ అజెండాతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. బోర్డు లేదా త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.

# అగ్ని-4 పరీక్ష విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. పరీక్ష సందర్భంగా క్షిపణికి సంబంధించిన అన్ని ఆపరేషనల్, సాంకేతిక ప్రమాణాలను విజయవంతంగా అందుకున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అగ్ని శ్రేణి క్షిపణులు భారత వ్యూహాత్మక రక్షణ సామర్థ్యంలో కీలకమైనవి. అగ్ని-4 సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణి.

# బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

# జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

# సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వమే తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అనర్హుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలను రద్దు చేస్తామని, అర్హులైన పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. అలాగే రెండు మూడు రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నాడు. అంతే కాకుండా.. రాబోయే మొదటి పంటకే సాగునీరు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేదల భరోసా కోసం నిరంతరం శ్రమిస్తుందని ప్రజలు ఎవరూ అధైర్యపడకూడదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

# కొత్త తెల్ల రేషన్ కార్డులకు ముహూర్తం ఖరారు




**హైదరాబాద్,ఆగస్టు 6 :** తెలంగాణలో తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.అర్హులైన 1.05 కోట్ల మంది పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున మొత్తం 119 నియోజకవర్గాల్లో ఒకేసారి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని చెప్పారు.

# బోగస్ ఫైర్ ఎన్‌ఓసీల భాగోతం.. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం!

- హైడ్రా కమిషనర్ సంతకమే ఫోర్జరీ..
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డిమ



**బాలానగర్ ఆగస్టు 07 ( పీపుల్స్ న్యూస్)** రాష్ట్రంలో నకిలీ ఫైర్ ఎన్‌ఓసీ (అగ్నిమాపక భద్రతా ధ్రువీకరణ పత్రాలు) ఆధారంగా కొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ప్రభుత్వ అనుమతులు పొందిన వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి, నకిలీ భద్రతా ధ్రువీకరణ పత్రాలను సమర్పించడం ద్వారా వేలాది మంది విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై స్పందించిన ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల ఆధారంగా కళాశాలలకు అనుమతులు పొందడం సాధారణ అక్రమం కాదని, ఇది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడినంత ప్రమాదకరమైన నేరమని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు మాత్రమే కాకుండా ఈ అక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసు కోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ ధ్రువీకరణ పత్రాలను ఇంటర్మీడియట్ విద్యా మండలికి సమర్పించడం విద్యా వ్యవస్థలో నెలకొన్న నిర్లక్ష్యం, అవినీతి, అక్రమాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రస్తుతం అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన కళాశాలలపై కేసులు నమోదు చేయడంతో పాటు వాటి గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డుకు ఫిర్యాదు చేయడం స్వాగతించదగ్గ పరిణామమని ఎస్ఎఫ్ఐ పేర్కొంది. అయితే ఈ విచారణను కేవలం కొన్ని కళాశాలలకే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో సమగ్ర విచారణ చేపట్టాలని కార్తీక్ డిమాండ్ చేశారు. ఇప్పటికే మరికొన్ని కళాశాలల ఫైర్ ఎన్‌ఓసీలను అధికారులు పరిశీలిస్తున్న నేపథ్యంలో ఈ అక్రమాల వ్యాప్తి ఎంత మేరకు ఉందో అర్థమవుతోందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, భవన నిర్మాణ నిబంధనలు, ప్రభుత్వ అనుమతుల ప్రక్రియపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.. రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలని, విద్యార్థుల భద్రతను విస్మరించి లాభాపేక్షతో నిబంధనలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఈ బోగస్ ఎన్‌ఓసీ వ్యవహారంలో బాధ్యులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ హెచ్చరించారు. ఈ ఘటన విద్యార్థుల భద్రత, విద్యాసంస్థల అనుమతుల ప్రక్రియ, ప్రభుత్వ పర్యవేక్షణపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో నడుస్తున్న విద్యాసంస్థలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగించే అంశమని, సమగ్ర విచారణ ద్వారా పూర్తి స్థాయి నిజాలు వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు

# ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర ప్రొఫెసర్ జయశంకర్

**--ఘన నివాళులర్పించిన కొరిపల్లి శ్రీనివాస్**



**హైదరాబాద్ : ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని దళిత రత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జీవితాంతం వ్యాప్తి చేస్తూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమ నాయకులు పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

**- సమన్వయంతో పనిచేయాలి: తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడ్చల్ : ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని దుర్గా నగర్, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రంగారెడ్డి--మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై సంయుక్త సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలతో కలిసి ఎన్నికల సన్నాహకాలు, సంస్థాగత బలోపేతం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమగ్రంగా చర్చించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి పోలింగ్ కేంద్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించాలంటే బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కూడా అత్యంత బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాలు, డివిజన్లకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ఓటరు నమోదు, సంస్థాగత బలోపేతంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# ఒకే వేదికపై కలిసిన బాల్య మిత్రులు... జ్ఞాపకాల సందడి నడుమ ఆత్మీయ సమ్మేళనం

- ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు
- సందడిగా మారిన జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం



**బాలానగర్ ఆగస్టు 07 ( పీపుల్స్ న్యూస్)** కాలం ఎంత వేగంగా పరుగులు తీసినా... చిన్ననాటి స్నేహాలు మాత్రం ఎప్పటికీ చెరిగిపోవని మరోసారి నిరూపించారు. 1996 బ్యాచ్ స్నేహితులతో ఆత్మీయ కలయిక.. బాలానగర్ బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ ఖాజా ఆధ్వర్యంలో ఘనంగా గెట్ టుగెదర్‌బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా ఆధ్వర్యంలో ఒకే వేదికపై సమావేశమైన వారు బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగభరిత క్షణాలను ఆస్వాదించారు. ఈ ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందం, ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచింది. ఒకప్పుడు ఒకే తరగతి గదిలో చదువుకుని, ఒకే మైదానంలో ఆటలాడిన స్నేహితులు ప్రస్తుతం ఉద్యోగాలు, వ్యాపారాలు, వివిధ రంగాల్లో స్థిరపడినప్పటికీ, తమ స్నేహబంధాన్ని మరువలేదు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు చూసుకున్న వారు ఆత్మీయంగా కౌగిలించుకుని, చిరునవ్వులతో పలకరించుకుంటూ చిన్ననాటి అనుభూతులను మరోసారి ఆస్వాదించారు. పాఠశాల ప్రాంగణం ఒక్కసారిగా పాత రోజుల్ని తలపించేలా మారిపోయింది. తరగతి గదులు, ఆటస్థలం, పాఠశాల ఆవరణలో తిరుగుతూ అప్పటి అల్లరి సంఘటనలు, ఉపాధ్యాయుల మందలింపులు, స్నేహితుల మధ్య జరిగిన సరదా సంఘటనలను గుర్తుచేసుకుంటూ నవ్వులు పూయించారు. ఎన్నో ఏళ్లుగా కలవని స్నేహితులు ఒకరినొకరు చూసి భావోద్వేగానికి గురవుతూ తమ జీవిత ప్రయాణాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన తమ గురువుల సమక్షంలో పూర్వ విద్యార్థులు మరోసారి విద్యార్థుల్లా మారిపోయారు. వయస్సును పక్కన పెట్టి ఆటలు, వినోద కార్య క్రమాల్లో పాల్గొని సందడి చేశారు. పలువురు తమలోని కళా ప్రతిభను ప్రదర్శిస్తూ పాటలు పాడగా, మరికొందరు చిన్ననాటి సంఘటనలను గుర్తుచేస్తూ నవ్వులు పూయించారు. రోజంతా ఉల్లాసభరిత వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేలా మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పూలమాల లు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు ఇలాంటి సమావేశాలను తరచూ నిర్వహిస్తూ స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల విజయాలు తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, జీవితంలో ఎంత బిజీగా ఉన్నా చిన్ననాటి స్నేహితుల ను, తమ గురువులను మరవ కూడదని అన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేసు కోవాలని నిర్ణయించుకున్నారు. చివరగా తమ గురువులు, సహ పాఠులతో కలిసి సహపంక్తి భోజనం చేసి ఆత్మీయ క్షణాలను మరింత మధురంగా మార్చుకున్నారు. 30 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులంతా ఒకే వేదికపై కలవడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావ రణాన్ని తలపించింది. ఈ అరుదైన కలయికలో ఆనందం, అను బంధం, జ్ఞాపకాలు కలిసిపోవడంతో ప్రతి ఒక్కరి హృదయంలో చిరస్మరణీయ మధురాను భూతిగా ఈ సమ్మేళనం నిలిచిపోయింది.

# మేడిపల్లి, పీర్జాదిగూడ స్మశాన వాటికలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి: తుంగతుర్తి రవి



**ఉప్పల్ : ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్)** మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్‌ల పరిధిలోని స్మశాన వాటికల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, నిర్వహణను మరింత మెరుగుపరచాలని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్‌వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, స్మశాన వాటికలు ప్రతి ఒక్కరికీ అవసరమైన ప్రజా సేవా కేంద్రాలని, అక్కడ పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. స్మశాన వాటికల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, తగినంత లైటింగ్, పరిశుభ్రతతో పాటు ఇతర మౌలిక వసతులు లేకపోవడంతో అంత్యక్రియలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్మశాన వాటికల నిర్వహణను మరింత పటిష్టంగా చేపట్టాలని, అవసరమైన అన్ని సౌకర్యాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను కోరారు. వినతిపత్రంపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, నాగరాజు, సాయిరాం గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బద్లావ్ జరూరి హై".. కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ పాదయాత్ర

- ఆగస్టు 6 నుంచి 14 వరకు ప్రజల్లోకి ప్రచారం
- సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'కి పిలుపు

**బాలానగర్ ఆగస్టు 07 ( పీపుల్స్ న్యూస్)** "బద్లావ్ జరూరి హై" (మార్పు కావాలి) అనే నినాదంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా కూకట్‌పల్లి మండల పరిధిలోని శ్రీశ్రీ నగర్లో గురువారం పాదయాత్ర నిర్వహించారు. శ్రీశ్రీ నగర్ శాఖ కార్యదర్శి కే. మనోచారి అధ్యక్షతన జరిగిన ఈ పాదయాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి మండల సీపీఐ కార్యదర్శి జి. కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై పెరుగు తున్న ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగు దలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మహిళలకు హామీ ఇచ్చిన మహిళా రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ కల్పించాలని, కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. దేశంలో ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జి. కృష్ణ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర లు నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్నట్లు, అనంతరం సెప్టెంబర్ 1న "చలో ఢిల్లీ" కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను విడుదల చేసి భారీ స్థాయిలో ఉద్యమాన్ని చేపట్టను న్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కే. కృష్ణచారి, గంగన్న, జి. రాములు, ఉమారాణి, పాండు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

# తల్లిపాలే అత్యంత శ్రేష్టమైనవి

**- ముల్కలపల్లి సర్పంచ్ బానోతు బూలి వీరన్న నాయక్**

**తుర్కపల్లి ఆగస్టు 06**

పుట్టిన శిశువుకు ఆరోగ్యకం´మైన ఎదుగుదలకు రోగ నిరోధక శక్తికి పెంపొందిం చడానికి తల్లిపాలే అత్యంత శ్రేష్టమైనవి,అని అన్నారు.ము ల్కలపల్లి గ్రామప ంచాయతీ ఆవరణలో గురువారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ,.. నవజాత శిశువు జన్మనిచ్చినప్పుడు వెంటనే తల్లిపాలు పండించాలని,ఆ శ్రేష్టమైన అత్యంత ముఖ్యమైన పాలతో అత్యంత ముఖ్యమైన లవణాలు, పోషక విలువలు, రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు,అదేవిధంగా శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల తల్లిపాల,నవజాత శిశువు, బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు తల్లిపాల కలిగే లాభాల గురించి సంపూర్ణంగా వాటి ప్రయోజనాలు, ఎలా ఉంటాయో వాటి గురించి,సంక్షేమం తల్లిపాల ప్రాముఖ్యత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో వాటి పాత్ర పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలపై తల్లులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. తల్లిపాలు శేషుకు సంపూర్ణ ఆహారమని, శిశు ఆరోగ్యానికి కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నరేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ తునికి సులోచన,ఆశ బింగి అంబికా, మాధవి,గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**తుర్కపల్లి , ఆగస్టు 06**తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త అయిన తన జీవితాన్ని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అంకితం చేశారని అన్నారు. ఆయన ఆశయాలను సాధించడమే మన అందరి బాధ్యత అని అన్నారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పనగట్ల సుదర్శన్ గౌడ్ ,ఆడిటర్ రామ్ నర్సయ్య, డైరెక్టర్లు సత్యనారాయణ, హనుమంతు నాయక్, సింగం శ్రీనివాస్ ,రాజు ,రవి, వినోద్ నాయక్, మహేష్ గౌడ్ ,సంఘం సిబ్బంది, సీఈఓ లు నారా రమేష్, బోరెడ్డి జనార్ధన్ రెడ్డి ,సిబ్బంది భాగ్యమ్మ, స్వామి, నాయకులు బాలకృష్ణ ,సుగ్రీవ చారి పాల్గొన్నారు



# ఆచార్య జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

**-- కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్,ఆగస్టు,6,**

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయమని, భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతికుమార్, ఆర్ఐ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎఫ్ ఎఫ్ ఎస్, యాప్ ద్వారానే సబ్సిడీ ఎరువుల విక్రయాలు

**-- రైతులు కొత్త విధానానికి సహకరించాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్, ఆగస్టు 6 :**

ఆగస్టు 7 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ ఎఫ్ ఎస్, (ఫర్ మీ వర్క్ ఫర్టిలైజర్ సేల్ ) యాప్ ద్వారానే అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎన్పీకే తదితర అన్ని సబ్సిడీ ఎరువులు ఇకపై ఈ యాప్ ద్వారానే విక్రయించబడతాయని చెప్పారు. రైతులు ఎఫ్ ఎఫ్ ఎస్, యాప్‌లో నమోదు చేసుకుని, క్యూఆర్ కోడ్ ద్వారా ఎరువులు పొందాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 2,846 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు



# ప్రతి రేషన్ కార్డుదారు ఒక్క గింజ తక్కువ వచ్చిన డీలరును ప్రశ్నించాలె.

- ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం అందిస్తున్నాం...
- దేశంలోనే రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- ఈశ్వర మాదారం గ్రామంలో మూడు నెలల ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం/కూసుమంచి/ ఆగస్టు06/(పీపుల్స్ న్యూస్)**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి లబ్ధిదారునికి ప్రతి నెల 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం అందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.గురువారం కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామం చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి రేషన్ కార్డుదారులకు మూడు నెలల ఉచిత సన్నబియ్యాన్ని మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు భద్రత, భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మన ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ప్రతినెల 6 కేజీల సన్నబియాన్ని అందిస్తుందని తెలిపారు. దేశంలో రేషన్ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని చాలా మంది వినియోగించకుండా అమ్మేయడం లేదా రీసైక్లింగ్ పేరుతో అక్రమాలకు గురికావడం వల్ల ప్రభుత్వ ధనం వృథా అయ్యేదని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం నాణ్యంగా ఉండటంతో ప్రజలు స్వయంగా వినియోగిస్తున్నారని, ఒక్క గింజ తక్కువ వచ్చినా డీలర్లను ప్రశ్నించే స్థాయికి ప్రజల్లో చైతన్యం వచ్చిందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు మెరుగైన ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి చెప్పారు.లబ్ధిదారులు మాట్లాడుతూ. .ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎంతో బాగుందని, గతంలో రేషన్ బియ్యాన్ని విక్రయించే వాళ్లమని, ఇప్పుడు మాత్రం కుటుంబ సభ్యులే వినియోగిస్తు న్నామని, ఉచిత సన్నబియ్యం వల్ల తమ కుటుంబా లకు ఎంతో మేలు జరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రేషన్ షాప్ డీలర్ వై. సైది రెడ్డి, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఎస్పీ అభినందనలు












**ములుగు, జిల్లా ప్రతినిధి ఆగస్టు 6( పీపుల్స్ న్యూస్)**

ములుగు జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక పూర్తయిన సందర్భంగా జిల్లా ఎస్పీ కేకేఎస్ రామ్ హేమంత్ నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినంది ంచారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గడ్డం కాంతి కుమార్ (కానిస్టేబుల్) తన కార్యవర్గ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలి యజేసి, సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాం క్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ పోలీసు సిబ్బంది సంక్షేమానికి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి, పరస్పర సహకారానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యలను సమిష్టిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు.

అలాగే జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచేలా ప్రతి సభ్యుడు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంలో చురుకుగా పాల్గొనాలని ఎస్పీ కోరారు. నూతన కార్యవర్గం సభ్యులందరూ ఐకమత్యంతో పనిచేసి పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు.

జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం
అధ్యక్షుడు: గడ్డం కాంతి కుమార్ (కానిస్టేబుల్)
ఉపాధ్యక్షులు: జాలెడిన్ (ఎస్ఐ ఆఫ్ పోలీస్), కృష్ణ ప్రసాద్
కార్యదర్శి: దారం సురేష్ కుమార్ (ఇన్స్పెక్టర్)
జాయింట్ సెక్రటరీ: మనుప్రితి నరేష్ (హెడ్ కానిస్టేబుల్)
ఆర్గనైజింగ్ సెక్రటరీ: విజయ్ (హెడ్ కానిస్టేబుల్)
ట్రెజరర్: నరేందర్ రావు (కానిస్టేబుల్)
ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు: అనిల్ కుమార్, రాజేష్, స్వప్ప యాదవ్, షేక్, తిరుపతి, శంకర్ తదితరులు.

చివరగా నూతన అధ్యక్షుడు గడ్డం కాంతి కుమార్ మాట్లాడుతూ అసోసియేషన్‌పై సభ్యులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులందరూ సమిష్టిగా పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

# నర్మెట్ట గ్రామ సభలో ప్రజా సమస్యల పై విస్తృత చర్చ...!

**- స్వచ్ఛ భారత్ మిషన్ పై గ్రామ ప్రజలకు అవగాహన...!!**

**- సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్...!!!**

**జనగామ/ బచ్చన్నపేట/నర్మెట్ట, ఆగస్టు 7 ):**

నర్మెట్ట గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు... గోపగోని శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాల పై తమ అభిప్రాయాలు, సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.గ్రామ సభలో పింఛన్‌ల పంపిణీ, విద్యుత్ సరఫరా, తపాలా సేవలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, గ్రామ పరిశుభ్రత తదితర ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. గ్రామ ప్రజలు సూచించిన సమస్యలను సంబంధిత




శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మొహమ్మద్ నాసర్ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం కింద తడి చెత్త, పొడి చెత్త, గృహ ప్రమాదకర వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు అనే నాలుగు రకాల చెత్తను వేర్వేరుగా సేకరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి నుంచే చెత్తను వేరు చేసి అందించడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నర్మెట్ట గ్రామ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.సమష్టి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తామని సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలపాక స్వామి , గ్రామ కార్యదర్శి మొహమ్మద్ నాసర్, వార్డు సభ్యులు, కారోబార్లు, పారిశుధ్య కార్మికులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, రిఎత్తున పాల్గొన్నారు.

# పదేండ్ల వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డ్రామాలు:

● కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్



బాలానగర్ ఆగస్టు 07 ( పీపుల్స్ న్యూస్) సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ పరిధిలోని కైతలాపూర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుల అంశంపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేస్తున్న వ్యాఖ్యలు ఆయన 10 ఏళ్ల పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నమేనని మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ విమర్శిం చారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా ఉన్న మాధవరం కృష్ణా రావు, కైతలాపూర్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులపై ఇప్పుడు ఆందోళన వ్యక్తం చేయడం ఆశ్చర్యకరమన్నారు. అధికారంలో ఉన్న సమయంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి కేవలం వందల సంఖ్యలో మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇండ్ల ను మంజూరు చేయించు కోగలిగా రని, అదే సమయంలో పక్కనే ఉన్న కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాలకు వేల సంఖ్యలో ఇండ్లు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ఇది ఎమ్మెల్యే అసమర్థతకు నిదర్శనమా కాదా అని ప్రశ్నించిన మదన్ మోహన్, పదేళ్లపాటు ప్రజల సమస్యలను పట్టించు కోకుండా ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పేదలపై ప్రేమ చూపుతున్నట్లు నటించడం రాజకీయ నాటకమేనని విమర్శించారు. ప్రజల సానుభూతి పొందేందుకు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. కైతలాపూర్ డబుల్ బెడ్‌రూం ఇండ్లలో ఖమ్మం జిల్లాకు చెందిన ఒక లబ్ధిదారుడు ఉన్నారని అభ్యంతరం వ్యక్తం చేయడం ద్వారా ఎమ్మెల్యే రాజ్యాంగబద్ధమైన సమానత్వ సూత్రాలను ప్రశ్నిస్తున్నారని మదన్ మోహన్ అన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి, వారు ఏ జిల్లాకు చెందిన వారైనా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందే హక్కు ఉందని స్పష్టం చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి కూడా ఇళ్లు కేటాయించిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ, అప్పట్లో తెలంగాణ పేదల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని లేవ నెత్తడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని ఆరోపించారు.కూకట్‌పల్లి ప్రజలు గత పదేళ్ల పాలనను, ప్రస్తుత వ్యాఖ్యలను నిశితం గా గమనిస్తున్నారని మదన్ మోహన్ పేర్కొన్నారు. అభివృద్ధి చేయ డంలో విఫలమైన నాయకత్వం ఇప్పుడు విమర్శలతో తన వైఫల్యాల ను దాచాలని ప్రయత్నిస్తున్నదని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరిని, అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలను అంది ంచేందుకు కట్టుబడి ఉందని మదన్ మోహన్ స్పష్టం చేశారు.

## ఆచార్య జయశంకర్ సేవలకు ఘన నివాళి..

- జగద్గిరిగుట్టలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పూలమాలల అంజలి



జగద్గిరిగుట్ట, : తెలంగాణ సిద్ధాంతకర్త, మహానేత ఆచార్య జయశంకర్ ఆశయాలను స్మరిస్తూ జగద్గిరిగుట్టలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. జగద్గిరిగుట్ట అవుట్‌పోస్ట్ వద్ద ఉన్న ఆచార్య జయశంకర్ విగ్రహానికి సంఘం సభ్యులందరూ కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ" నినాదాలతో ఆ ప్రాంతం మారోగింది, మహనీయుని సేవలను సభ్యులు స్మరించుకున్నారు.?ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట విశ్వకర్మ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ప్రభు చారి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ చారి, కార్యదర్శి శ్రీనివాస్ చారి, కోశాధికారి లక్కోజు శివ చారి, ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, ప్రధా న సలహాదారు సాయికుమార్ చారి, కార్యవర్గ సభ్యులు చందు చారి, రాఘవేంద్ర చారి, శివకుమార్ చారి, శశికాంత్ చారి, రాంబాబు చారి తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## మహిళా హోంగార్డ్ ఆవేదన




కృష్ణా జిల్లా, పెనమలూరు ..
పోలీసు ఉన్నతాధికారి ఇంట్లో పని చేయాలని ఒత్తిడి..
ఇంట్లో పనులు చేయడానికి నిరాకరించిన మహిళా హోంగార్డు.
మహిళా హోంగార్డుని పనిష్మెంట్ కింద వారం రోజులు ఎస్పీ కార్యాలయానికి పంపిన పోలీసులు.
ఎస్పీ కార్యాలయంలో రోజు గడ్డి పీకించారంటూ ఆవేదన.
తన గోడు వినిపించుకునేందుకు ఎస్పీని కలిసిన మహిళ హోంగార్డు.
ఎస్పీ తనతో దురుసుగా మాట్లాడారని వాపోయిన హోంగార్డు.
నీకు ఉద్యోగాలు ఇచ్చింది స్టేషన్లలో కూర్చోవడానికి కాదు....
ఉన్నత అధికారుల ఇళ్లల్లో పనిచేయాలి అంటూ ఎస్పీ అవహేళన చేసారు అంటూ ఆరోపణలు.
ఉద్యగం ఇచ్చింది వారి ఇళ్లల్లో పనిచేయడానికా?
భర్త చనిపోతే ఉద్యోగం ఇచ్చారు.
ఆరోగ్యం సహకరించటం లేదని హోంగార్డ్ ఆవేదన.
మా కష్టలు, మా బాధలు చెప్పడానికి వెళ్తే ఎస్పీ పట్టించుకోలేదు.
రూపకళ ని విధుల నుండి సస్పెండ్ చేసిన అధికారులు.
పెనమలూరు పీఎస్ లో మహిళ హోంగార్డుగా పనిచేస్తున్న రూపకళ.

# త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల ఎంపికను ప్రారంభిస్తాము...




● రైతును రాజును చేయటమే

●కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

●రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.





ఖమ్మం/కూసుమంచి/ఆగస్టు06/(పీపుల్స్ న్యూస్ ) ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వర మాదారం నుండి భద్రు తండా వరకు రూ.1.76 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈశ్వరమాదారం-భద్రు తండా రోడ్డు నుండి తాళ్లగడ్డ తండా వరకు రూ.50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ.3.20 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు, లింగారం తండాలో రూ.1.28 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి లింగారం తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ప్రజల ఆశీర్వాదంతో మంత్రిగా అవకాశం లభించిన అనంతరం గ్రామంలో మిగిలిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లింగారం తండాలో రూ.5.45 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. లింగారం తండాలో వీధి దీపాల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో అవసరమైన బీటీ రోడ్లు, త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాలతో పాటు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని నిరుపేద కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటుగత ప్రభుత్వం పేదలకు సొంత ఇళ్లు నిర్మించాలనే ఆలోచన కూడా చేయలేదని, తమ ప్రభుత్వం తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండవ విడతలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను కొద్ది రోజుల్లో ప్రారంభిస్తామని వెల్లడించారు.రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, ఇటీవల రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులను జమ చేశామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా చెల్లిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలన్నింటినీ రాబోయే కొద్ది నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.అనంతరం లింగారం తండాలో రైతుతో కలిసి పొలంలోకి దిగి స్వయంగా ఎద్దుల అరకపట్టి దుక్కి దున్నారు. రైతులతో మమేకమై వ్యవసాయ పనులపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, డీవైఎం-వో సునీల్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, లింగారం తండా సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యువ చేనేత కళాకారిణి సకినాల రాజేశ్వరికి కొండా లక్ష్మణ్ బాపూజీ' చేనేత అవార్డు...!

- అభినందించిన రాపెల్లి వెంకటేశ్వర్లు...!!



బచ్చన్నపేట ఆగస్టు 7 చేనేత రంగంలో విశేష నైపుణ్యం కనబరిచిన బచ్చన్నపేటకు చెందిన యువ నేత కళాకారిణి సకినాల రాజేశ్వరి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక "శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర చేనేత అవార్డు, కు ఎంపికయ్యారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని... హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా ప్రాంగణంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో... నిర్వహించే వేడుకల్లో ఆమె రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకుంటారు. సంస్థల శిక్షణ ప్రోత్సాహంచేనేత వృత్తి పై మక్కువతో ముందుకు సాగుతున్న రాజేశ్వరి, పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఫౌండేషన్ వారి సి ఎస్ ఆర్ ఆర్థిక సహాయంతో యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మరియు వారి క్నౌలెడ్జ్ పార్టనర్ పల్లె సృజన సంస్థలు నిర్వహించిన ప్రీ-లూమ్ డిజైనింగ్ శిక్షణ కార్యక్రమానికి ఎంపికై, అందులో నైపుణ్యం సాధించారు. ఈ ప్రాజెక్టు లబ్ధిదారుగా ఆమె సాంప్రదాయ చేనేతకు ఆధునిక డిజైన్లను మేళవించే మెళకువలు నేర్చుకున్నారుఈ అవార్డు దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేయడంలోనూ, నమూనా ఉత్పత్తుల తయారీకి కావలసిన ముడిసరుకు అందించడంలోనూ పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఫౌండేషన్ మరియు యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థలు పూర్తి సహకారాన్ని అందించి ప్రోత్సహించాయి.రాజేశ్వరి స్పందనఅవార్డుకు ఎంపికైన సందర్భంగా సక్కినాల రాజేశ్వరి మాట్లాడుతూ ---రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. పెర్నోడ్ రికార్డ్ ఇండియా ఫౌండేషన్ సి ఎస్ ఆర్ మద్దతుతో యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి ద్వారా పొందిన ప్రీ-లూమ్ శిక్షణ నాలో నమ్మకాన్ని, నైపుణ్యాన్ని పెంచింది. నా దరఖాస్తు ప్రక్రియకు, ముడిసరుకు మద్దతుకు సహకరించిన ఆయా సంస్థల ప్రతినిధులైనయున ఇంపాక్ట్ లీడ్ మెరుగు భరత్, మేనేజర్ వింత శివ పార్వతీ, ప్రాజెక్ట్ లీడ్ దిలీప్ కుమార్ లకు, మరియు మమ్ములను ఎల్లప్పుడూ ప్రోత్సహించే పద్మశ్రీ చింతకింది మల్లేశం అన్నకు, నన్ను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, చేనేత శాఖ అధికారులకు, నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ గౌరవం నాలాంటి యువ నేతకారులకు చేనేత రంగంలో మరింత ఉత్సాహంతో పనిచేయడానికి ప్రేరణనిస్తుంది."తక్కువ వయస్సులోనే రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికైన సక్కినాల రాజేశ్వరిని రాపెల్లి వెంకటేశ్వర్లు చేనేత సంఘం సభ్యులు బచ్చన్నపేట గ్రామస్తులు, చేనేత సంఘాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు అభినందించారు.

# కావేరి జలాలపై "కన్నడం కరుణిస్తుందా.. తమిళం తెగిస్తుందా"?

దేశం లోని రాష్ట్రాల మధ్య జల జగడాలు కొనసాగుతూనే ఉన్నాయి. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఏపీ, తెలంగాణ ఇలా సమస్యతో ముందుకు పోతున్నాయి.. ఇప్పుడు మళ్ళీ తమిళనాడు, కర్నాటక కావేరి వివాదంపై నాటకీయ పరిణామాలు వింటున్నాం, చూస్తున్నాం

దక్షిణ భారత గంగాగా పేరు ఉన్న కావేరి నది కేవలం ఒక నీటి పారుదల మాత్రమే కాదు... అది రెండు రాష్ట్రాల ఆత్మగౌరవం, జీవనాధారం, రాజకీయ అగ్నిపర్వతం. "కన్నడం కరుణిస్తుందా.. తమిళం తెగిస్తుందా?" అనే ప్రశ్న దశాబ్దాలుగా ప్రతీ వర్షాకాలంలోనూ, ముఖ్యంగా వర్షాలు తక్కువై కరువు సంవత్సరాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. కర్ణాటకలో పుట్టి, తమిళనాడును సస్యశ్యామలం చేసే కావేరి నీటి పంపిణీ అంశం ఇరు రాష్ట్రాల మధ్య నిరంతరం వివాదంగానే ఉంది

కావేరి వివాదానికి పునాదులు బ్రిటిష్ కాలంలోనే పడ్డాయి. 1892, 1924లలో అప్పటి మైసూరూ (కర్నాటక), మద్రాసు(తమిళనాడు) ప్రెసిడెన్సీల మధ్య కుదిరిన ఒప్పందాల ప్రకారం నీటి వినియోగం సాగింది. అయితే, స్వాతంత్ర్యం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారింది. ఎగువన ఉన్న కర్ణాటక (అప్పటి మైసూరు) తన పరిధిలో అనేక జలాశయాలను నిర్మించడం ప్రారంభించగా, దిగువన ఉన్న తమిళనాడు తన సాంప్రదాయ సాగు హక్కులను కాపాడుకోవడానికి సిద్ధమైంది.ఈ వివాదం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, కావేరి నీటి యాజమాన్య ప్రాధికార సంస్థ (జఔహీూ) మెట్లు ఎక్కింది.

"మాకే తాగడానికి నీళ్లు లేనప్పుడు, తమిళనాడుకు ఎలా విడుదల చేయాలి?" అన్నది కర్ణాటక వాదన. కృష్ణరాజసాగర్ (ఖ=ూ), కబిని, హేమావతి వంటి జలాశయాల్లో నీటిమట్టం పడిపోయినప్పుడు కర్ణాటక తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుంది. ముఖ్యంగా బెంగళూరు వంటి మహానగరానికి తాగునీరు అందించడం, డెల్టా రైతుల పంటలను కాపాడటం కర్ణాటకకు కత్తిమీద సాము. కోర్టులు, ట్రిబ్యునల్ నీటిని విడుదల చేయాలని ఆదేశించిన ప్రతిసారీ, స్థానిక రాజకీయాలు, రైతు సంఘాల ఆగ్రహం హోరెత్తుతాయి. వర్షాభావ పరిస్థితుల్లో నీటిని విడుదల చేస్తే తమ ప్రజలకు చేసే ద్రోహంగా కర్నాటక భావిస్తుంది. అందుకే ప్రకృతి ఇచ్చే వర్షపాతం మీదే ఆధారపడి ఉంది. కర్ణాటకమరోవైపు తమిళనాడుకు కావేరి నదే ప్రాణాధారం. తంజావూరు, తిరుచిరాపల్లి వంటి కావేరి డెల్టా ప్రాంతాలు తమిళనాడుకు ధాన్యాగారాలు. ఇక్కడ 'కురువై', 'సంబా' పంటలు పండాలంటే సమయానికి కావేరి నీరు రావడం ఆవశ్యకం. ఎగువన ఉన్న కర్ణాటక నీటిని ఆపేస్తే, తమ డెల్టా భూములు ఎడారిగా మారతాయని తమిళనాడు ఆందోళన. చట్టబద్ధంగా తమకు రావలసిన నీటి వాటాను సాధించుకోవడానికి తమిళనాడు సుప్రీంకోర్టుకు వెళ్ళింది. తమ హక్కుల సాధన కోసం ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధమని తమిళనాడు అంటోంది. మేకెదాటు ప్రాజెక్టు ఇటీవలి కాలంలో కావేరి నదిపై 'మేకెదాటు' వద్ద సమతుల్య జలాశయాన్ని నిర్మించాలని కర్ణాటక భావిస్తోంది. బెంగళూరు తాగునీటి అవసరాలు, విద్యుత్ ఉత్పత్తికి ఇది అవసరమని చెబుతోంది. అయితే, ఈ ప్రాజెక్టు పూర్తయితే తమకు వచ్చే నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోతుందని తమిళనాడు తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ అంశం వివాదాన్ని మరింత రాజేసింది.ఇరు రాష్ట్రాల సమస్యపై ?కేంద్ర ప్రభుత్వం 2018లో కావేరీ జల నిర్వహణ అథారిటీ (ఝబజవతీఎ ఝ్ఞవతీ మీఖఝస్త్రవఎవత్ ాాబ్త్రశీతీ్ఎ - జఔహీూ) కావేరీ జల నియంత్రణ కమిటీ (జఔ=జ)లిలిలను ఏర్పాటు చేసింది. ?సుప్రీంకోర్టు తుది తీర్పు ప్రకారం కర్ణాటక, తమిళనాడు, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులను అమలు చేయడం ఈ అథారిటీ ప్రధాన బాధ్యత. ?వర్షాభావం లేదా కరువు పరిస్థితుల్లో నీటి పంపిణీ ఎలా ఉండాలనే దానిపై కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని జఔహీూ ఆదేశాలు జారీ చేస్తుంది. అయితే ?కావేరి పరివాహక ప్రాంతాల్లో నీటి కొరత ఉన్నప్పటికీ, నిబంధనల ప్రకారం తమిళనాడుకు నిర్ణీత పరిమాణంలో నీటిని విడుదల చేయాలని కర్ణాటకను అథారిటీ ఆదేశిస్తోంది. ?కర్ణాటక ప్రతిపాదించిన మేకెదాటు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పై తమిళనాడు అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ?వివాదంలో ఉన్న తమిళనాడు అంగీకారం, సంప్రదింపులు లేకుండా కేంద్రం తుది అనుమతులు మంజూరు చేయడం లేదు. ?నీటి కేటాయింపులపై ఏ రాష్ట్రమూ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదని, సుప్రీంకోర్టు తీర్పు, జఔహీూ జారీ చేసే ఆదేశాలకు లోబడి నడుచుకోవాలని కేంద్రం స్పష్టం చేస్తోంది కానీ అమల్లో వ్యత్యాసాలు ఉంటున్నాయి. దీంతో రాష్ట్రాలు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తూ వస్తున్నాయి.

కావేరి నీటి వివాదం కేవలం చట్టపరమైనది కాదు, అది భావోద్వేగాలతో కూడుకున్నది.

వర్షాలు కురిసినప్పుడు వివాదం పెద్దగా కనిపించదు... కానీ కరువు వచ్చినప్పుడే అసలు సమస్య రిపీట్. ట్రిబ్యునల్ తీర్పులను, సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవిస్తూనే.. కరువు కాలంలో నీటి పంపకాల్లో స్పష్టమైన ప్రణాళిక ఉండాల్సిందే.... ఇప్పటి వరకు అలాంటిది లేకుండే.... ఇకనైనా ప్రాంతీయ విద్వేషాలను, రాజకీయాలను పక్కనబెట్టి, సమఖ్యవాదంతో ఇరు రాష్ట్రాలూ ముందుకు సాగినప్పుడే కావేరి ఇరు వైపులా సస్యశ్యామలం చేయగలుగుతుంది. లేకపోతే ఈ 'కన్నడ-తమిళ' కావేరి పోరు తరతరాలుగా కొనసాగుతూనే ఉంటుంది.

పట్ట. హరి ప్రసాద్, రైటర్
ఫోన్: 8790 84 3009

# ఎర్రగడ్డలో అక్రమ నిర్మాణం..!







## - చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..?

**జూబ్లీహిల్స్ :ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్ )**యూసఫ్‌గూడ సర్కిల్–38 పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్‌లో అక్రమ నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎర్రగడ్డ ప్రధాన రహదారిపై ఉన్న భారత్ పెట్రోల్ బంక్ ఎదురు గల్లీలో బహుళ అంతస్తుల భవన నిర్మాణం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుండగా, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, నిర్మాణానికి సంబంధించి అనుమతులు ఉన్నాయా లేవా.. అనే అంశంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడంపై అధికారులపై విమర్శనాస్త్రాలు వినిపిస్తున్నాయి. జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొంటున్నారు.

**అక్రమ నిర్మాణాలే.. అధికారులకు ఆర్థిక వనరు.!**

అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాల్సిన అధికారులు... వాటినే ఆర్థిక వనరుగా మార్చుకొని ఇష్టా రాజ్యాంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఇదే తంతు కొనసాగుతుందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు విధులను పక్కన పెట్టి అక్రమార్కులతో చేతులు కలిపి అడ్డగోలుగా సంపాదిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎర్రగడ్డ ప్రాంతంలో నిర్మిస్తున్న అక్రమ భవనంను కనీసం పర్యవేక్షించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. +о2 , రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతి తీసుకుని,+о4 కమర్షియల్ భవనంగా నిర్మాణం చేస్తుంటే అధికారులు మాత్రం అడ్డదారుల్లో ముడుపులు తీసుకుని మౌనంగా ఉన్నట్లు స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. బాధ్యతగా పనిచేయాల్సిన అధికారులు ఇలా వక్రమార్గాన్ని అనుసరించడం సబబు కాదని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా బాధ్యత కలిగిన అధికారులుగా ఆరోపణలు ఉన్న అక్రమ నిర్మాణాన్ని తనిఖీ చేసి దానిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వరుసగా ఇళ్ల దొంగతనాల ముఠా అరెస్ట్

## - రూ.12 లక్షల విలువైన సొత్తు స్వాధీనం




**హైదరాబాద్ కమిషనరేట్ ,క్రైమ్ బ్యూరో ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్) :** వివిధ కమిషనరేట్ల పరిధిలో వరుసగా ఇళ్ల తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లా నేరస్థులతో పాటు ఒక చోరీ సొత్తు గ్రహీతను జూబ్లీహిల్స్ జోన్ టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 12,00,000 విలువైన బంగారు, వెండి ఆభరణాలు, వాహనాలు , పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం....... ప్రధాన నిందితుడు దేరంగుల హరిబాబు అలియాస్ నాని(21) గత జూన్ 2026లో జైలు నుండి విడుదలయ్యాడు. జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత తన్నీరు సూర్య (22) , నరాల రాహుల్(21) లతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి మళ్లీ వరుస ఇళ్ల దొంగతనాలకు తెరలేపాడు. నిందితుడు హరిబాబుపై గతంలో 27 కేసులు, సూర్యపై 13 కేసులు, రాహుల్‌పై 3 కేసులు నమోదు కాగా, వీరిపై పాత నేర చరిత్ర ఉంది.ఈ ముఠా ఇటీవల గౌరారం, సంగారెడ్డి టౌన్, పోచారం ఐటీ కారిడార్, నాగోల్, కుషాయిగూడ, మేడిపల్లి, వనస్థలిపురం పోలీసు స్టేషన్ల పరిధిలో మొత్తం 11 నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. నిందితులు గౌరారం, సంగారెడ్డి టౌన్, పోచారం ఐటీ కారిడార్ , నాగోల్ , కుషాయిగూడ, మేడిపల్లి , వనస్థలిపురం , సూరారం పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో నిందితులుగా ఉన్నారు. వీరి వద్ద నుంచి రూ.12,00,000 విలువైన 80 గ్రాముల బంగారం, 258 గ్రాముల వెండి (4 జతల పట్టీలు, 1 కుంకుమ భరిణె), 4 మొబైల్ ఫోన్లు, 02 ద్విచక్ర వాహనాలు, నేరానికి ఉపయోగించిన ఐరన్ రాడ్ (01), స్క్రూ డ్రైవర్ (01) ని స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. యాదేందర్, జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ డి. రవి రాజ్ , వారి సిబ్బంది అత్యంత ప్రతిభావంతంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారని కమిషనర్ టాస్క్‌ఫోర్స్ డిసిపి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.

# ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూడటం మీ అజ్ఞానానికి నిదర్శనం

## - బద్యాతండా గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ నునావత్ రవి




**ఖమ్మం జిల్లా,ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్) :** ప్రజల ఆదరణతో ఎదిగిన నాయకులపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూడటం మీ అజ్ఞానానికి నిదర్శనమని బద్యాతండా గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ నునావత్ రవి అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో విశేష సేవలు అందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎమ్మెల్సీ తాతా మధు , రెండు పర్యాయాలు ఎంపీగా సేవలందించిన నామా నాగేశ్వరరావు వంటి ప్రజా నాయకులపై అవమానకరంగా మాట్లాడడం మీకు ఏమాత్రం తగదన్నారు. మీరు ఇప్పటివరకు ప్రజల తీర్పుతో ఏ స్థాయిలో గెలిచారో, మీ రాజకీయ ప్రస్థానం ఏమిటో ముందుగా మీ పార్టీ నాయకులనే అడిగి తెలుసుకోవాలన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు మీకు ఇచ్చిన తీర్పును కూడా గుర్తుంచుకోవాలన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజాదరణ పొందిన నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. రాజకీయాల్లో విమర్శలు ఉండొచ్చు. కానీ వ్యక్తిగతంగా దూషించడం, అసభ్యకరంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలన్నారు. ఇకపై మా బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే రఘునాథపాలెం మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తాయన్నారు. గిరిజన బిడ్డగా చెబుతున్నాను... మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. .

# డీజీపీ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు





**హైదరాబాద్ క్రైమ్ బ్యూరో ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం తెలంగాణ డీజీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి డీజీపీ సి.వి. ఆనంద్ పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డీజీ మహేష్ భగవత్ (లా ఢ ఆర్డర్) , డీఐజీ నారాయణ నాయక్ తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**అడ్డగుట్ట ,ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ జాతిపిత, తొలిదశ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు అడ్డగుట్టలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ పాల్గొని పార్టీశ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా బ్రతికిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సారూ అని ఆమె అన్నారు. మొక్కవోని దీక్షతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు జయశంకర్ అని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, సత్తయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మనోహర్,మహ్మద్, ఎల్లయ్య, దేవయ్య, నర్సింగ్, అల్లా బక్షీ,మల్లేష్,రామస్వామి, రామప్ప, అయోధ్య, నరేష్, రవి, మహేందర్, వెంకటేష్, కిట్టు, రమా, గోపి, బాల్ రాజ్ పాల్గొన్నారు

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్) :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ పుష్పాంజలి ఘటించి




ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, ఆయన సిద్ధాంతాలు, ప్రజల పట్ల ఉన్న అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## ఆర్ డి ఓ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్) :** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం ఆర్ డి ఓ మల్కాజిగిరి డివిజన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆర్ డి ఓ శ్యాం ప్రసాద్ పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

## బోనాల పండుగలో జాగ్రత్తలు తీసుకోవాలి : శామీర్ పేట్ సబ్ ఇన్ స్పెక్టర్ జి సోమిరెడ్డి

**మంచితనం జర్నలిస్ట్, శామీర్ పేట్ :**
బోనాల పండుగ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శామీర్ పేట్ సబ్ ఇన్ స్పెక్టర్ జి సోమిరెడ్డి కోరారు. బోనంతో పాటుగా ఆడపడుచులు ఒంటరిగా కాకుండా గ్రూపులుగా బయలుదేరలన్నారు. ఏలాంటి ఆకతాయిలను గురించిన, అలాంటి వ్యక్తులు కనబడినను వెంటనే 100/112 కు లేదా 8712663261 అనే నెంబర్కు సమాచారం అందించాలని ఈ మేరకు ఓ ప్రకటనలో కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి డీజీలకు, పాడ్ బ్యాండ్ లకు అనుమతులు లేదనే విషయం నిర్వాహకులు గమనించాలన్నారు. వాటితో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పండుగను మన తెలంగాణ సంస్కృతికి అనుకూలంగా జరుపుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించుకొని, ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు.

## మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం : చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి



**ట్, శామీర్ పేట్ :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డు లో మున్సిపల్ జనరల్ నిధులు రూ.6.00 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తామన్నారు. మునిసిపల్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మునిసిపల్ గా తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ కన్రెడ్డి మాలతి మాధవ రెడ్డి, కౌన్సిలర్లు తల్లా స్వప్న రాంప్రసాద్, తలారి మౌనిక బాబు, కైరా గణేష్, మున్సిపల్ ఏఈఈ శ్రీమతి సనా షాహీన్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం : చైర్పర్సన్ శ్రీమతి కంఠం శిరీష కృష్ణా రెడ్డి

**- అలియాబాద్ మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**



**శామీర్ పేట్ :**
ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని చైర్పర్సన్ శ్రీమతి కంఠం శిరీష కృష్ణా రెడ్డి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన ఉద్యమం, ఆయన ఆలోచనలు, త్యాగం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఎ. వెంకటేశం, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నోటీసులు ఇచ్చిన తగ్గని దూకుడు...!

# అధికారుల తీరుపై ప్రశ్నలు


**- యూఎల్సీ భూముల్లో అక్రమ నిర్మాణం.!**
**- కమలం పార్టీకి చెందిన నాయకుడి కన్ను..!**



**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్)** గాజులరామారం రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ, యూఎల్సీ భూములు కబ్జా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.బావి తరాల ప్రజల అవసరాల కోసం ఉన్న ప్రభుత్వ స్థలాలు ఒక్కొక్కటిగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్తున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివాదాల్లో ఉన్న భూములను సైతం వదలకుండా కొందరు నకిలీ పత్రాలను ఆధారంగా చేసుకుని నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, గాజులరామారం సర్వే నంబర్ 329/8లోని యూఎల్సీ పరిధి భూమిలో సుమారు 800 గజాల స్థలాన్ని ఆక్రమించి, అక్కడ ఐదు అంతస్తుల భవన నిర్మాణం కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు. నిర్మాణ పనులు బహిరంగంగా సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు.

**కమలం నాయకుడి పనేనా..!**
ఈ వ్యవహారంలో కొందరు రాజకీయ నాయకుల హస్తం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కమలం పార్టీ కి చెందిన ఓ మాజీ కార్పొరేటర్ అని స్థానికులు బల్ల గుద్ది చెబుతున్నారు. వారి పలుకుబడి కారణంగానే ప్రభుత్వ భూమి కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న అధికారులు కూడా మౌనంగా ఉన్నట్లు తెలుస్తుంది. చట్టాన్ని లెక్కచేయకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని వారు పేర్కొంటున్నారు.

**అధికారులపై పెరుగుతున్న అనుమానాలు**
ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన శాఖలు సమయానికి స్పందించి ఉంటే ఇలాంటి పరిస్థితులు వచ్చేవి కావని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నిర్మాణాలు ప్రారంభ దశలోనే నిలిపివేయాల్సిన అధికారులు మౌనం వహించడం వల్లే పరిస్థితి ఈ స్థాయికి చేరుకుందని విమర్శిస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల వివరణ రావాల్సి ఉంది.ఈ వివాదానికి సంబంధించి కుత్బుల్లాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం 2026 జూలై 29న ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణల చట్టం--1905 సెక్షన్--7 కింద నోటీసులు జారీ చేసింది. నోటీసు ప్రకారం, గాజులరామారం సర్వే నంబర్ 329లో ప్రభుత్వ భూమిగా నమోదైన 283 చదరపు గజాల స్థలంలో అనుమతి లేకుండా నిర్మాణం జరిగినట్లు అధికారులు గుర్తించారు. సంబంధిత వ్యక్తులు ఏడు రోజులలోపు తమ వివరణ ఇవ్వాలని ఆదేశించారు. సెక్షన్--5 ప్రకారం జరిమానా, సెక్షన్--6 ప్రకారం ఆక్రమణ తొలగింపు, నిర్మాణాలు, సామగ్రి, ఇతర ఆస్తులను జప్తు చేసే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం పైసలు అందటంతో మౌనం వహిస్తున్నారని తెలుస్తుంది.



**ఇప్పుడు అందరి చూపు ప్రభుత్వంపైనే**
ఒకవైపు అధికారికంగా నోటీసులు జారీ కావడం, మరోవైపు స్థానికుల నుంచి ఆక్రమణలపై తీవ్ర ఆరోపణలు రావడంతో గాజులరామారం భూ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. రెవెన్యూ శాఖ, టౌన్ ప్లానింగ్, పోలీసు శాఖలు సమన్వయంతో విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




**ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం: ఆర్డీఓ శ్యాం ప్రసాద్**
ప్రభుత్వ స్థలాల పరిరక్షణ విషయంలో రెవెన్యూ శాఖ ఎలాంటి రాజీ పడదని, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ శ్యాం ప్రసాద్ స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరుతూ పీపుల్స్ న్యూస్ ఎడిటర్ కె. శ్రావణ్ కుమార్ సమర్పించిన వినతిపత్రాన్ని స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమన్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి, ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వ ఆస్తులను రక్షించడం ప్రతి అధికారికి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ప్రజలు కూడా ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ఎక్కడైనా ఆక్రమణలు కనిపిస్తే వెంటనే రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరు ఎస్సీ కాలనీలో రూ.5 లక్షలతో డ్రైనేజీ పనుల ప్రారంభం

**- గ్రామ అభివృద్ధే మా లక్ష్యం -- ప్రజాసేవే మా ధ్యేయం**

**చేగుంట( నార్సింగ్) ఆగస్టు 6**
నార్సింగ్ మండలం వల్లూరు గ్రామ ఎస్సీ కాలనీ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5 లక్షల నిధులతో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు.అభివృద్ధి పనులకు రూ.5 లక్షల నిధులు మంజూరు చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘునందన్ కి రావుగ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లూరు బీజేపీ బూత్ అధ్యక్షుడు మీయాపురం మధు, సర్పంచ్ పిప్పిరి వినోద్ కుమార్ గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# భగవంతుడినే తన సర్వస్వంగా భావించిన విష్ణుచిత్తుడు- పెరియాళ్వార్‌గా పేరు పొందిన మహాభక్తుడి కథ!





శ్రీవైష్ణవ సంప్రదాయంలో ప్రసిద్ధి చెందిన 12 మంది ఆళ్వారులలో విష్ణుచిత్తుడు ఒకరు. దాదాపు 9వ శతాబ్దానికి చెందిన 12 మంది ఆళ్వార్ల క్రమంలో ఎనిమిదో వాడిగా పరిగణలోకి వచ్చిన విష్ణుచిత్తునికి శ్రీమహావిష్ణువుపై ఉన్న అపారమైన భక్తి. దాని కారణంగా ఆయనకు పెరియాళ్వార్ అనే పేరు వచ్చింది. ఈయన అసలు పేరు భట్టనాథుడు. మహాభక్తుడైన భట్టనాథుని 'చిత్తం' అంటే మనసు ఎల్లప్పుడు విష్ణువుపైనే నిమగ్నమై ఉంటుంది. అందుకే ఆయనకు విష్ణుచిత్తుడని పేరు వచ్చింది. ఈ కథనంలో విష్ణుచిత్తుడు భక్తిమార్గంలో తరిస్తూ శ్రీ మహావిష్ణువు సాన్నిధ్యాన్ని ఎలా చేరుకున్నాడనే విషయాలు తెలుసుకుందాం.భక్తి పారవశ్యం

భగవంతుడిని సేవించడంలోను, ఆయన్ని పూజించడంలోను మహాభక్తులు అనంతమైన ఆనందాన్ని పొందుతుంటారు. స్వామి సన్నిధిలో ఉంటూ అనుక్షణం ఆయన్ని ఆరాధించడంకన్నా తమకి మరేదీ అవసరం లేదన్నట్టుగానే వాళ్లు వ్యవహరిస్తుంటారు. అలాంటి మహాభక్తులకు స్వామి కూడా విశేషమైన స్థానాన్ని కల్పిస్తుంటాడు. అలా స్వామితో శాశ్వతమైన అనుబంధాన్ని పొందిన భక్తులలో 'విష్ణుచిత్తుడు' ముందు వరుసలో కనిపిస్తాడు.

జీవిత విశేషాలుపెరియాళ్వార్ మదురైకి సమీపంలో ఉన్న శ్రీ విల్లిపుత్తూరులో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. భాగవతుల ఇంట పుట్టి పెరిగిన విష్ణుచిత్తుడికి చిన్న వయసు నుంచే వేదాధ్యయనము చేస్తూ, రంగనాథస్వామి పట్ల అసమానమైన భక్తిశ్రద్ధలు ఏర్పడతాయి. ప్రతిరోజు ఉదయాన్నే నిద్రలేచి, తుమ్మెదలు కూడా వాలని పూలను కోసి స్వామివారికి మాలగా కట్టి సమర్పించేవాడు. భగవంతుడికి పూలమాల కట్టడంలో గల అనిర్వచనీయమైన అనుభూతికి మరేదీ సాటిరాదని ఆయన భావించేవాడు.తులసి వనం ఆజన్మ బ్రహ్మచారిగా తన జీవితాన్ని సాగించిన విష్ణుచిత్తుడు విష్ణు పూజ కోసం తులసి వనాన్ని ఏర్పాటు చేసి ఆ వనంలోని తులసిని మాలలుగా కట్టి వటపత్రశాయికి సమర్పించుకుంటూ తన జీవితాన్ని గడపసాగాడు. శ్రీకృష్ణుని సరసతరం స్తుతిస్తూ, భక్తిలో మైమరచిపోతూ జీవితాన్ని గడిపేవాడు. రాజ సత్కారంతాను అల్లిన పూలమాల రంగనాథస్వామి హృదయాన్ని తాకిన ప్రతిసారి తన జన్మ ధన్యమైందన్నట్టు ఆయన సంతోషంతో పొంగిపోయేవాడు. ఇలా తన వైభవాన్ని చూసి ముచ్చటపడే విష్ణుచిత్తుడికి స్వామివారు రాజ సత్కారం లభించేలా చేస్తాడు. ఒకానొకసారి పాండ్యరాజు పెట్టిన పరీక్షలో నెగ్గిన విష్ణుచిత్తునికి పాండ్యరాజు సన్మానం చేసాడు. తన భక్తుడికి జరుగుతోన్న ఆ సత్కారాన్ని చూడటానికి సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు శంఖు చక్రాలు ధరించి ఆ రాజసభలో విష్ణుచిత్తుడికి ప్రత్యక్ష దర్శనమిచ్చి ఆయనకి సంతోషాన్ని కలిగిస్తాడు.భగవంతునిపై పాశురాలు రచనవిష్ణుచిత్తుడు ప్రత్యేకంగా 'తిరుపల్లాండు' అనే పది పాశురాలను రచించాడు. శ్రీ వైష్ణవ దేవాలయాలలో ఉదయం, సాయంత్రం ప్రార్థనల్లో ఈ మంత్రాలు పఠించడం సంప్రదాయం.లక్ష్మీదేవి కుమార్తెగాఇక తన స్వామి పట్ల విష్ణుచిత్తుడు చూపే భక్తిశ్రద్ధలకు లక్ష్మీదేవి కూడా ఎంతగానో ఆనందపడుతుంది. ఆజన్మ బ్రహ్మచారి అయిన విష్ణుచిత్తుడి జీవితాన్ని చరితార్థం చేయడం కోసం లక్ష్మీదేవి విష్ణుచిత్తునికి తులసి వనంలో లభిస్తుంది. విష్ణుచిత్తుడు ఆ పసిపాపను ప్రేమగా పెంచసాగాడు. ఆ విధం లక్ష్మీదేవి ఆయన కూతురుగా 'గోదాదేవి' పేరుతో పెరుగుతుంది. సాక్షాత్తు లక్ష్మీదేవికి తండ్రి స్థానాన్ని పొందిన విష్ణుచిత్తుడు, ఇంతటిమించిన భాగ్యం ఇంకెవరి దక్కుతుందంటూ పరవశాన్ని పొందుతాడు.

గోదా కళ్యాణం

శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి ధనుర్మాసంలో శ్రీ వ్రతాన్ని ఆచరిస్తుంది. అప్పుడు రంగనాథస్వామి ఆదేశం మేరకు విష్ణుచిత్తుడు ఒక ఆడపిల్ల తండ్రిగా గోదాదేవిని శ్రీరంగనాథునికిచ్చి కళ్యాణం జరిపిస్తాడు. ఆ విధంగా ధనుర్మాస వ్రత మహిమతో, లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది.

అచంచల భక్తికి లొంగిపోయి పరవశించే భగవంతుడుఅంకితభావంతో భక్తుడు గోరంత సేవచేసుకుంటే భగవంతుడు కొండంత అనుగ్రహాన్ని చూపిస్తాడనటానికి విష్ణుచిత్తుడి జీవితం నిలువెత్తు నిదర్శనంలా కనిపిస్తూ ఉంటుంది. శ్రీవిల్లిపుత్తూరులో ఇప్పటికీ విష్ణుచిత్తుడు పెంచిన తులసి వనం, గోదాదేవి ఆలయాన్ని దర్శించుకోవచ్చు.ఓం నమో భగవతే వాసుదేవాయ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధా రాలు లేకపోవచ్చునసే విషయాన్ని పాఠ కులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వ సించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఆటో దూకుడు- ఈ ఏడాది చిన్న కార్లదే హవా!



ఏప్రిల్ 2026 ముగియడంతో, కార్ల తయారీ సంస్థలు తమ విక్రయ గణాంకాలను విడుదల చేశాయి. హ్యుందాయ్, టాటా, మహీంద్రా, కియా సానుకూల రీతిలో కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించాయి. గత నెలలో, దాదాపు అన్ని కార్ల బ్రాండ్లు 2026 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలలో గణనీయమైన వార్షిక వృద్ధిని నమోదు చేశాయి. దేశీయ మార్కెట్‌లో టాటా మోటార్స్, మహీంద్రా వరుసగా రెండవ, మూడవ స్థానాలను పటిష్టంగా నిలబెట్టుకున్నాయి. అయితే హ్యుందాయ్ ఈ నెలలో ఇప్పటివరకు తన అత్యుత్తమ ప్రదర్శనతో మహీంద్రాతో ఉన్న అంతరాన్ని తగ్గించుకుంది. మరోవైపు కియా ఇండియా ఏప్రిల్ నెలలో రెండవ తరం కియా సెల్టోస్, సోనెట్‌లకు లభించిన భారీ డిమాండ్‌తో కంపెనీ చరిత్రలోనే అత్యధిక హోల్‌సేల్ విక్రయ గణాంకాలను నమోదు చేసింది.1. మారుతి సుజుకి అమ్మకాలు: మొదట మారుతి సుజుకి గురించి మాట్లాడుకుంటే, ఏప్రిల్ 2026లో కంపెనీ దేశీయంగా 187,704 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది సుజుకి చరిత్రలోనే అత్యధిక నెలవారీ అమ్మకాలు. హ్యాచ్‌బ్యాక్‌లు, సెడాన్‌లు, ఎస్‌యూవీ వంటి వైవిధ్యభరితమైన వాహనాల శ్రేణితో ఈ కార్ల తయారీ సంస్థ విక్రయాల పరంగా మార్కెట్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది.కంపెనీకి కాంపాక్ట్, మిడ్-సైజ్ సెగ్మెంట్ అమ్మకాలు 80,659 యూనిట్లుగా ఉన్నాయి. అదే సమయంలో మారుతి "ఆల్టో కె10", "వాగన్ఆర్", "ఎస్-ప్రెస్సో" వంటి చిన్న కార్లు 16,066 యూనిట్ల విక్రయాలకు దోహదపడ్డాయి. మరోవైపు, ఈ నెలలో మారుతి ఈ-విటారా కూడా 2,006 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఇందులో దాదాపు 85 శాతం అమ్మకాలు దాని పెద్ద 61కెడబ్ల్యు బ్యాటరీతో కూడిన వేరియంట్ నుంచే వచ్చాయి.2. టాటా మోటార్స్ అమ్మకాలు: దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ విషయానికి వస్తే, ఏప్రిల్ 2026లో ఈ సంస్థ తన రెండవ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సమయంలో కంపెనీ వాహన -ఎమ్యూ) 30.5 శాతం వృద్ధి నమోదైంది. ఏప్రిల్‌ముఖ్యంగా ఇప్పుడు దానెక్సాన్, పంచ్ వంటి మోడళ్లకు ఉన్న బలమైన డిమాండ్‌తో టాటా మోటార్స్ అమ్మకాలు మరింత ఊపందుకుంటున్నాయి. ఈ మోడల్ మొత్తం ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాల) విక్రయాలు 9,150 యూనిట్లుగా నమోదయ్యాయి.3. మహీంద్రా & మహీంద్రా అమ్మకాలు: ఏప్రిల్ 2025లో విక్రయించిన 52,330 యూనిట్లతో పోలిస్తే, ఏప్రిల్ 2026లో మహీంద్రా & మహీంద్రా 56,331 యూనిట్ల దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే 8 శాతం పెరుగుదలను సూచిస్తుంది. అయితే మార్చి 2026లో విక్రయించిన 60,272 యూనిట్లతో పోలిస్తే, కంపెనీ అమ్మకాలు 6.5 శాతం తగ్గాయి.కంపెనీ గత నెలలోనూ తన మూడో స్థానాన్ని నిలబెట్టుకుంది. టాటా మోటార్స్‌తో దాని అంతరం స్వల్పంగానే ఉంది. దీంతో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తీవ్రమైన పోటీ యథాతథంగా కొనసాగుతోంది. ఈ సంస్థ విక్రయాల వృద్ధికి ప్రధానంగా దాని ఎస్‌యూవీ శ్రేణి ఊతమిస్తోంది. ఇందులో మహీంద్రా స్కార్పియో, థార్, ఎక్స్‌యూవీ 3ఎక్స్ఓ వంటి మోడళ్ళు అమ్మకాలను ముందుకు తీసుకెళ్తున్నాయి.4. హ్యుందాయ్ మోటార్స్ అమ్మకాలు: దక్షిణ కొరియా వాహన తయారీ సంస్థ హ్యుందాయ్, ఏప్రిల్ 2026లో దేశీయంగా 51,902 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసి, తన నాలుగవ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ మోడళ్ల కంపెనీ అమ్మకాల గణాంకాలలో కీలక పాత్ర పోషించాయి. అంతేకాకుండా, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, ఐ20 వంటి హ్యాచ్‌బ్యాక్‌లకు ఉన్న గిరాకీ కూడా స్థిరంగా కొనసాగింది.

గత నెలలో, హ్యుందాయ్ వెన్యూ అద్భుతమైన పెర్ఫార్మెన్స్?ను కనబరిచింది. 12,420 యూనిట్లతో హ్యుందాయ్ చరిత్రలోనే అత్యధిక నెలవారీ దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ప్రధానంగా ఈ మోడల్ ఇటీవల పొందిన 5-స్టార్ భారత్ ఎన్‌క్యాప్ భద్రతా రేటింగ్ కారణంగానే ఇది సాధ్యమైందని హ్యుందాయ్ మోటార్ పేర్కొంది.5. టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్: టయోటా అమ్మకాల గణాంకాలను క్లావిస్ కూడా మొత్తం విక్రయాలను పెంపొందించడంలో తన వంతు తోడ్పాటును కొనసాగించింది.

# విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించాలి

## : ఏసీపీ జి. శంకర్ రాజు





**మల్కాజిగిరి కమిషనరేట్ : ఆగస్టు 6 (పీపుల్స్ న్యూస్)**

రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) జి. శంకర్ రాజు అన్నారు. ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం (సెన్సస్ లేన్)లో శుక్రవారం నిర్వహించిన "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 10వ, 11వ, 12వ తరగతులకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాల హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్, వేగ పరిమితులు సహా అన్ని ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని వివరించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన చర్యలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా ట్రాఫిక్ నియమాలపై చైతన్యం కల్పించి సురక్షిత రహదారి ప్రయాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమలత, పీజీటీలు ఎం. రమేష్ (ఇంగ్లీష్), వేణుగోపాల్ రావు (కంప్యూటర్ సైన్స్), బబితా వర్మ (కెమిస్ట్రీ)తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతం ఎప్పుడు ఆగస్టు 21 లేదా 28నా పండితులు ఏం చెబుతున్నారు?



పరమ పవిత్రమైన శ్రావణ మాసంలో సిరులు కురిపించే వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు తప్పకుండా ఆచరిస్తారు. సాధారణంగా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం సంప్రదాయం. అయితే ఈ ఏడాది శ్రావణ మాసంలో 5 శుక్రవారాలు ఉన్నాయి. ఈ సందర్భంగా వరలక్ష్మీ వ్రతం ఎప్పుడు ఆచరించాలి అనే విషయంలో కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో అసలు వరలక్ష్మీ వ్రతం గురించి శాస్త్రం ఏమి చెబుతోంది? ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని ఎప్పుడు ఆచరించాలి? పండితులు ఏమి చెబుతున్నారు? తదితర ఆసక్తికర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**వరలక్ష్మీ వ్రతం విశిష్టత**

ఏడాది మొత్తం మహిళలు ఎదురు చూసే వరలక్ష్మీ వ్రతం శ్రావణ మాసంలోనే వస్తుంది. ఈ సందర్భంగా మహిళలు వరాలు ప్రసాదించే వరలక్ష్మీదేవిని కలశంలో ఆవాహన చేసి, షోడశోపచార పూజ, అష్టోత్తర శతనామ పూజలు, తోరపూజ, ముత్తైదువులకు వాయనాలు ఇవ్వడం, తాంబూలదానం మొదలైన కార్యక్రమాలతో ఈ వ్రతాన్ని నిర్వహిస్తారు. కుటుంబ అభివృద్ధి, సుమంగళీతనం, సంతాభివృద్ధి, సిరిసంపదలు, యోగక్షేమాల కోసం సుమంగళి స్త్రీలు ఈ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. అయితే ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతం తేదీపై కొంత గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఏ రోజు ఈ వ్రతాన్ని ఆచరించాలి? పండితులు ఏమి ఎ? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

**పౌర్ణమి ముందు శుక్రవారం**

తెలుగు పంచాంగం ప్రకారం సాధారణంగా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండవ శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని స్కంద పురాణంలో వివరించి ఉంది. అయితే ఈ ఏడాది శ్రావణ మాసంలో 5 శుక్రవారాలు రావడం వల్ల వరలక్ష్మీ వ్రతం విషయంలో కొంత సందిగ్ధత నెలకొంది.

**రెండో శుక్రవారమా! పౌర్ణమి ముందు శుక్రవారమా!**

ఆగస్టు 21, శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం. సాధారణంగా ఎవరైనా ఈ రోజునే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. అయితే ఆగస్టు 28, పౌర్ణమి తిథి, శ్రావణ మాసం మూడో శుక్రవారం రెండూ కలిసి రావడం వల్ల ఈ గందరగోళం ఏర్పడింది. పౌర్ణమికి ముందు శుక్రవారం అయినా పౌర్ణమితో కూడిన శుక్రవారం అయిన ఒకటే అని శాస్త్రం చెబుతోంది. ఈ క్రమంలో ఆగస్టు 28 నే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు.

**ఈ ఏడాది ప్రత్యేకం**

శ్రీ వరలక్ష్మీ వ్రత నిర్ణయంలో ఈ ఏడాది కొంత ప్రత్యేకత ఉంది. శ్రావణ పౌర్ణమి తిథి శుక్రవారాన్ని స్పృశించడం వల్ల ధర్మనిర్ణయంలో పేర్కొన్న 'సోపాంతే భార్గవదినే' అనే నియమం ప్రకారం పూర్ణిమ తిథి వచ్చిన శుక్రవారం రోజునే వరలక్ష్మీ వ్రతం ఆచరించవచ్చనే నియమం వర్తిస్తుంది. ఆ ప్రకారంగా చూస్తే ఆగస్టు 28 నే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పంచాంగ కర్తలు స్పష్టం చేస్తున్నారు. అయితే ఇక్కడ ఒక విషయాన్ని తప్పక గుర్తుంచుకోవాలి.

**శృంగేరి పీఠంలో ఇలా**

శృంగేరి శ్రీ శారదా పీఠం సంప్రదాయంలో వరలక్ష్మీ వ్రతానికి సంబంధించిన ప్రధాన పూజలు, వ్రతం సాయంకాలం ఆచరిస్తారు. అయితే ఆగస్టు 28 న పూర్ణిమ తిథి సాయంత్రానికి లేనందున ఈ సంప్రదాయాన్ని అనుసరించి సాయంకాలం వ్రతం ఆచరించే వారు ఆగస్టు 21, రెండవ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు. ఉదయం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే వారు మాత్రం ఆగస్టు 28, మూడో శుక్రవారం రోజునే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నారు. ఈ విధంగా ఈ సంవత్సరం రెండు ఆచరణ విధానాలు ఉండడం వలన కొంత ప్రత్యేకత నెలకొంది.

**అన్ని శుక్రవారాలు ఆచరణ యోగ్యమే!**

అయితే ఈ సందర్భంగా ఒక విషయం గుర్తుంచుకోవాలి. శ్రావణ మాసంలో వచ్చే ఏ శుక్రవారం రోజైనా వరలక్ష్మీ వ్రతం నోచుకోవడం శాస్త్ర సమ్మతమే! కాబట్టి అనవసర గందరగోళాలు, భయాలు పక్కన పెట్టి మనకు వీలు కుదిరిన శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిద్దాం. భక్తితో చేసే పూజలు స్వీకరించడానికి, వరాలు కురిపించడానికి ఆ సిరుల తల్లి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. కావాల్సిందల్లా నిర్మలమైన భక్తిశ్రద్ధలు మాత్రమే!

**మనం కూడా ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని**

పండితులు, పంచాంగ కర్తలు చెప్పిన సూచనలఅనుసరించి సాయంకాలం వ్రతం ఆచరించే వారు ఆగస్టు 21, రెండవ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు. ఉదయం వరలక్ష్మీ వ్రతాన్ని పాటిస్తూ జరుపుకుందాం. ఆ శ్రీలక్ష్మీదేవి అనుగ్రహంతో సిరిసంపదలు పొందుదాం.

**ఓం శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చునసే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఎంఎస్ఎంఈలకు రుణ ప్రక్రియ సులభతరం చేయండి

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**
**- సచివాలయంలో బ్యాంకర్లు, ఎంఎస్ఎంఈ అసోసియేషన్ల సమావేశం**



**అమరావతి, ఆగస్టు 6 :** ఎంఎస్ఎంఈలకు రుణ ప్రక్రియ సులభతరం చేయాలని బ్యాంకర్లకు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. గురువారం మంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, ఎంఎస్ఎంఈ అసోసియేషన్లతో సెక్రటేరియట్‌లోని 5వ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో ఎంఎస్ఎంఈల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని వారికి రుణ ప్రక్రియ సులభతరం చేయాలన్నారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు గారు బ్యాంకు అధికారులతో చర్చించి ఎస్ఎల్‌బీఎస్‌లో చెప్పిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారి లక్ష్యానికి అనుగుణంగానే ఈ రోజు ఈ సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఎంఎస్ఈ సీడీపీ, పీఎంఈజీపీ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఏపీ క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఏపీ చీఫ్ మినిస్టర్ ఎంటర్ ప్రెన్యూర్ ప్రోగ్రామ్ అమలు చేసేందుకు వివిధ బ్యాంకర్ల సహాయ సహకారాలు కోరుతున్నామని మంత్రి తెలిపారు. రుణాలను సీజీటీఎంఎస్ఈ ( క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ ) లో కవర్ చేయడంలో మన రాష్ట్రం దేశంలోనే 4వ స్థానంలో ఉందని.. దీనిని గౌరవ ముఖ్యమంత్రి కోరిక మేరకు మొదటి స్థానంలోకి తీసుకువచ్చేందుకు బ్యాంకర్లు సహకారం అందించాలని మంత్రి కోరారు. ఎంఎస్ఎంఈ అధారిత అసోసియేషన్ల సందేహాలను బ్యాంకర్లు నివృత్తి చేసి.. బ్యాంకు ద్వారా లభ్యమయ్యే సదుపాయాలు వారికి వివరించారు. ఎంఎస్ఎంఈ ఔత్సాహికులకు రుణం దరఖాస్తు కోసం ప్రభుత్వం యూనీఫైడ్ పోర్టల్ తయారు చేసి వాళ్లకు అందుబాటులోకి తీసుకురావాలని ఇండస్ట్రీస్ సెక్రటరీకి మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ శ్రీధర్‌బాబు, ఇండస్ట్రీస్ సెక్రటరీ డాక్టర్ ఎన్. యువరాజ్, ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వమనోహరన్, ఏపీ ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ సుధాకర్, ఎంఎస్ఎంఈ జాయింట్ డైరెక్టర్ విజయరత్నంతో పాటు ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, క్రెడాయ్ జీవీఎస్ మోహన్‌రావు, ఫుడ్ ప్రాసెసింగ్ సాంబశివరావు, రాజశేఖర్, కోవై రాధిక, ఏపీ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్ సెక్రటరీ యూఎం. కుమార్, వివిధ రాష్ట్ర స్థాయి బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని,

**ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడ**
(ది 07/08/2026) నుండి జిల్లా వ్యాప్తంగా ాఖ ల వారిగా ాఖ ఇంచార్జి టీమ్ లీడర్ గా వ్యవసాయ అనుబంధ శాఖల గ్రామ సహాయకులు, గ్రామ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ సాగు నీటి అధ్యక్షులు మరియు మెంబెర్స్ , గ్రామ ఆదర్శ రైతులతో బృందాలుగా ఆ ాఖ పరిధి లో గల ప్రతి రైతును కలుస్తారు అని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి జష్ఠ.తిరుమల దేవి తెలియ చేశారు. ఈ బృందాలు రైతులను కలిసి వారి వేసిన పంటలు ఈ వేడి ప్రభావము వల్ల దెబ్బతినకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతి అయిన ద్రవ జీవామృతం పిచికారి చేయించుట, ప్రత్తి , మిర్చి పంటలలో 6 రకాల అంతర పంటలు గ్యారంటీ ఆదాయము కొరకు వేయించుట, అసలు పంటలు వేయని పొలాలలో ప్రకృతి వ్యవసాయ విధానమైన ావీణా విత్తనాలు (20 నుండి 30 రకాల పంటల విత్తనాలు 12 న్ర లు ఒక కిట్ గా ) విత్తన గుళికల గా చేయించి రైతులు వేసుకొనెలాగ చేసి కనీస ఆదాయము పొందేలాగా అవగాహన కల్పించటం. మామిడి తోటల్లో ఈ ావీణా విత్తనాలను వేసి 40 రోజుల తరువాత పశుగ్రాసముగా వాడు కొనుటకు, అదేవిధముగా ఖాళీగా ఉన్న భూములలో ఈ ావీణా విత్తనాలు పశుగ్రాసం కొరకు వేయించటము ఈ బృందాలు చేస్తాయి అని తెలిపారు. ఐతే ఈ ావీణా విత్తనాలు విత్తనాల షాపుల్లో లభ్యమవ్వవు. ఇవి ప్రత్యేకముగా ప్రకృతి వ్యవసాయ గ్రామాలలో నెలకొల్పిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రములో( ) మాత్రమే లభ్యమవుతాయి అని ప్రస్తుతము మన జిల్లాలో 37 దీ=జ లు ఉన్నాయని వాటిలో 900 క్వింటాలు ావీణా విత్తనాలు అనగా సుమారు 7000 కిట్లు అందించే సామర్థ్యము ఆ దీ=జ లకు ఉన్నది అని ాజచీఖీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జి.శ్రీనివాసరావు తెలియ చేశారు. ఇంకా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, దీ=జ కేంద్రాలలో జిగురు అట్టలు (), లింగాకర్ష బుట్టలు (పురుగులు, తెగుళ్ల నివారణకు కషాయాలు, బలానికి స్ప్రే చేసే టానిక్స్ వంటి అన్ని ప్రకృతి వ్యవసాయ వనరులు అందుబాటులో ఉంచబడినవి అని తెలిపి ఈ దీ=జ వివరాలకు గ్రామ వ్యవసాయ సహాయకులు లనుగాని గ్రామ ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని గాని సంప్రదించాలని శ్రీనివాస రావు తెలియచేసారు.

# జిల్లాలో ఎరువులకు కొరత లేదు -- రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేదు:

**- శ్రీ మణికంఠ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్‌లో అకస్మిక తనిఖీ**
**-- ఎరువుల పంపిణీ విధానంపై క్షుణ్ణంగా పరిశీలన**
**..జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**






**నందిగామ, ఆగస్టు 6, 2026:**
నందిగామ పట్టణంలోని శ్రీ మణికంఠ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ గురువారం ఆకస్మికంగా సందర్శించి ఎరువుల పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా ఎరువులు అందుతున్నాయా, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశాలపై స్వయంగా తనిఖీ నిర్వహించారు. దుకాణంలో రైతులకు అవసరమైన హెల్ప్‌లైన్ నంబర్లు, ఎరువుల ధరల పట్టికలు స్పష్టంగా ప్రదర్శించారా లేదా అని పరిశీలించారు. అలాగే ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతులు సంబంధిత పంట నమోదును పూర్తి చేసుకున్నారా అనే విషయాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఏపీఏఐఎంఎస్ (ూాూ×మీా) యాప్ ద్వారా కేటాయించిన ఎరువుల వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రైతుకు ఉన్న సాగుభూమి విస్తీర్ణం, పంట నమోదు, అర్హత మేరకు యూరియా, డీఏపీ వంటి ఎరువుల కేటాయింపు, ఇప్పటికే పొందిన పరిమాణం, ఇంకా పొందాల్సిన నిల్వ తదితర వివరాలను యాప్‌లో పరిశీలిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. ఎవరూ ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేదన్నారు. ఏపీఏఐఎంఎస్ యాప్‌లో నమోదు చేసుకున్న ప్రతి రైతు తన అర్హత మేరకు ఎప్పుడైనా ఎరువులు పొందవచ్చని తెలిపారు. ప్రతి రైతుకు ప్రభుత్వం కేటాయించిన ఎరువుల కోటా ఆయా రైతులకే కేటాయింపుగా ఉంటుందని, ఒకేసారి తీసుకోవాల్సిన అవసరం లేదని, అవసరమైన సమయంలో తమ కోటా మేరకు ఎరువులు పొందవచ్చని వివరించారు. రైతులు అవసరానికి మించి రసాయన ఎరువులు వినియోగించరాదని జిల్లా కలెక్టర్ సూచించారు. అధిక ఎరువుల వినియోగం వల్ల పంటలు, భూసారం, పర్యావరణం, అలాగే ఆహారాన్ని వినియోగించే ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని చెప్పారు. శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం ఒక ఎకరాకు అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం ద్వారా భూసారం పెరిగి, రసాయన ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా భూమి సారవంతంగా ఉండటంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏలినినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను నివారించడంతో పాటు లాభదాయకమైన వ్యవసాయం చేయవచ్చన్నారు. రాఘవాపురంలో సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అనంతరం రాఘవాపురం గ్రామంలో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పంట పొలాలను జిల్లా కలెక్టర్ సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడారు. పంటల దిగుబడి, సాగు విధానాలు, మార్కెట్ అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్నారా అనే విషయంపై కూడా ఆరా తీశారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా పండించిన కూరగాయలు, ఆహార ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు రుచికరంగా ఉండటంతో పాటు పోషక విలువలు కూడా అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రజలు రైతులు పండించిన సేంద్రియ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు కూడా ప్రతి ఏడాది సేంద్రియ సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ పర్యటనలో నందిగామ ఆర్డీవో ఎ.అనిల్ కుమార్, తహసీల్దార్ నూతక్కి సురేష్ బాబు, ఎంపీడీవో వరప్రసాద్, ఏపీవో శరత్ బాబు, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల పిల్లలకు ఉపకార వేతనం

**ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడ**
2026-27 సంవత్సరమునకు గాను బి.ఇ., బీటెక్, ఎం.బి.బి.ఎస్., బి.డి.ఎస్., బి.ఎడ్., బి.బి.ఎ., బి.ఫార్మసి, ఎల్.ఎల్.బి., ఎం.బి.ఎ., ఎమ్.సి.ఎ., బి.ఎస్.సి.(నర్సింగ్) మొదలగు వృత్తి విద్యా కోర్సులలో మొదటి సంవత్సరము చదువుతున్న మాజీ సైనికుల పిల్లలకు ప్రధాన మంత్రి ఉపకార వేతన పథకము క్రింద ఉపకార వేతనము పొందుటకు కేంద్రీయ సైనిక్ బోర్డు, న్యూ డిల్లీ వారు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ ఉపకార వేతనం కోసం దరఖాస్తు చేసుకునేందుకు వృత్తి విద్యా కోర్సులలో చేరుటకు గల అర్హత పరీక్షలో కనీసము 60 శాతము మార్కులు పొంది ఉండవలెను. ఈ పథకము క్రింద విద్యార్ధికి సంవత్సరానికి రూ. 30,000/- లు చొప్పున, విద్యార్ధినికి రూ. 36,000/- లు చొప్పున ఉపకార వేతనము మంజూరు చేసెదరు.
కావున, పై అర్హతలు కలిగిన వారందరు నిర్దేశిత దరఖాస్తు ఫారములను ఢఢఢ.ఎంఎ.స్త్రశీజ.ఱఅ ద్వారా చివరి తేది : 31-12-2026 లోపుగా ాఅఅవఞబతీవ -- లను పూర్తిచేసి ఆన్ లైన్ ద్వారా పూర్తిచేసిన ధరఖాస్తు ఫారమలను మరియు సంబంధిత ధృవపత్రములను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయమునకు అందజేయవలసినదిగా శ్రీ వై. ఈశ్వర రావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి (పూ.అ. భా), విజయవాడ వారు తెలియజేసినారు. ఇతర వివరములు కొరకు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయము, విజయవాడ వారిని కార్యాలయము పనివేలలో నేరుగా గాని ఫోన్ నెంబర్ 0866 -- 2473330 / 86888 17829 సంప్రదించగలరు. స్థలం : విజయవాడ.వై. ఈశ్వర రావు జిల్లా సైనిక సంక్షేమ అధికారి, తేదీ : 06-08-2026 ఎన్.టి.ఆర్ మరియు కృష్ణా జిల్లాలు

# ఓటు హక్కు పొందడం ప్రతి అర్హుడి బాధ్యత

**- అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసి ఓటరుగా నమోదు కావాలి**
**- క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు ఆగస్టు 30 వరకు గడువు**
**- సెప్టెంబర్ 28 నాటికి క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం**
**... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**







**నందిగామ: ఆగస్టు 6,2026.**
అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని, ఓటరుగా నమోదు కావడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సమర్థవంతంగా అమలవుతున్న తీరును జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నందిగామ పట్టణ పరిధిలో క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిశీలనకు జారీ చేస్తున్న నోటీసులను పరిశీలించారు. బీఎల్‌వోలు ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం స్వీకరించి సకాలంలో విచారణ పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. జిల్లాకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 31, 2026న విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఏదైనా కారణంతో ఓటరు జాబితాలో పేరు నమోదు కాకపోయినా, లేదా పేరు తొలగించబడినా, అర్హులైన వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి అవసరమైన ధ్రువపత్రాలతో క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేసుకోవాలని సూచించారు. సమర్పించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై నోటీసులు జారీ చేసి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని తిరిగి ఓటర్ల జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించి నిబంధనల మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు ఆగస్టు 30, 2026 వరకు గడువు ఉందని కలెక్టర్ వెల్లడించారు. అందిన అన్ని దరఖాస్తులను పరిశీలించి సెప్టెంబర్ 28, 2026 నాటికి పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. గడువు ముగిసేలోపు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తులను సమర్పించాలని కోరారు. గతంలో ఓటరుగా నమోదై ఉండి, ప్రస్తుతం ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేకపోయిన వారు భారత ప్రభుత్వం నిర్దేశించిన 11 ఆమోదిత ధ్రువపత్రాల్లో ఏదో ఒకటి ఆధారంగా సమర్పించి తమ అభ్యంతరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సరైన ఆధారాలతో దరఖాస్తు చేస్తే నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హత ఉన్న వారికి ఓటరు హక్కు కల్పిస్తామని తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి భారత పౌరుడు ఓటరు హక్కుకు అర్హుడని పేర్కొన్న కలెక్టర్, అర్హులైన యువత సంబంధిత ధ్రువపత్రాలతో ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకుని తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో నందిగామ ఆర్డీవో ఎ.అనిల్ కుమార్, తహసీల్దార్ నూతక్కి సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, ఎంపీడీవో వరప్రసాద్, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పురపోరుకు సిద్ధమవ్వండి - ఇప్పటికే 13,291 పంచాయతీల ఓటర్ల జాబితా సిద్ధం: రాష్ట్ర ఎన్నికల కమిషనర్



పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాల అందుబాటు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సామగ్రి, వార్డుల విభజన తదితర వివిధ అంశాలపై చర్చించారు. స్థానిక పోరులో అత్యంత కీలకమైన బీసీ రిజర్వేషన్ల వ్యవహారంపై డెడికేటెడ్ కమిషన్ సమర్పించే నివేదికను జులై 31 నాటికి సమర్పించాల్సి ఉంది. అయితే మరో నెలరోజులపాటు నివేదిక సమర్పణకు సమయం పొడిగించింది. ఆగస్టు 31 నాటికి ఈ కమిషన్ నివేదిక రానుంది. ఆ తర్వాతే బీసీ రిజర్వేషన్ల అంశం ఓ కొలిక్కి రానున్నట్లు తెలుస్తుంది. యంత్రాంగం సమాయత్తం: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,291 పంచాయతీలకు సంబంధించి ఇప్పటికే ఓటర్ల జాబితాలు సిద్ధమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఏకంగా 1.36 లక్షల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జనాభా ప్రాతిపదికన డివిజన్లు, వార్డుల పునర్విభజన ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కొన్ని కోర్టు వ్యాజ్యాలు కూడా ఉన్నాయి. వీటి అన్నింటిపైనా సంబంధిత అధికారులు సమీక్ష సమావేశంలో ఎన్నికల సంఘం దృష్టికి తీసుకొచ్చారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా అందుకు అంతా సిద్ధంగా ఉండేలా యంత్రాంగాన్ని సమాయత్తం కావాలని ఎన్నికల సంఘం సూచించింది. ప్రతిబంధకాలు: ఇదిలా ఉండగా మరోవైపు రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలన్నిటికీ ఒకేసారి ఎన్నికల నిర్వహణకు ప్రతిబంధకంగా ఉన్న చట్టం నంబరు-5ను ఉపసంహరించుకునే విషయాన్ని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు పరిశీలిస్తున్నాయి. ఇందుకోసం న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నాయి. చట్టాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పెండింగ్‌లోని కేసుల పరిష్కారి ఎన్నికల నిర్వహణకు ప్రతిబంధకంగా ఉన్న చట్టం నంబరు-5ను ఉపసంహరించుకునే విషయాన్ని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు పరిశీలిస్తున్నాయి. ఇందుకోసం న్యాయ నిపుణులరానికి ఉపసంహరణే సరైన పరిష్కారమని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై సీఎం చంద్రబాబు ఇటీవల నిర్వహించిన సమీక్షలో 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలకూ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కోర్టు కేసుల కారణంగా 2021మార్చిలో వంద చోట్లే ఎన్నికలు నిర్వహించారు.

## తల్లిపాలే అత్యంత శ్రేష్టమైనవి

**- ముల్కలపల్లి సర్పంచ్ బానోతు బూలి వీరన్న నాయక్**

**తుర్కపల్లి ఆగస్టు 06**



పుట్టిన శిశువుకు ఆరోగ్యకంౕమైన ఎదుగుదలకు రోగ నిరోధక శక్తికి పెంపొందిం చడానికి తల్లిపాలే అత్యంత శ్రేష్టమైనవి,అని అన్నారు.ము ల్కలపల్లి గ్రామప ంచాయతీ ఆవరణలో గురువారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ,.. నవజాత శిశువు జన్మనిచ్చినప్పుడు వెంటనే తల్లిపాలు పండించాలని,ఆ శ్రేష్టమైన అత్యంత ముఖ్యమైన పాలతో అత్యంత ముఖ్యమైన లవణాలు, పోషక విలువలు, రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు,అదేవిధంగా శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల తల్లిపాల,నవజాత శిశువు, బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు తల్లిపాల కలిగే లాభాల గురించి సంపూర్ణంగా వాటి ప్రయోజనాలు, ఎలా ఉంటాయో వాటి గురించి,సంక్షేమం తల్లిపాల ప్రాముఖ్యత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో వాటి పాత్ర పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలపై తల్లులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. తల్లిపాలు శేషుకు సంపూర్ణ ఆహారమని, శిశు ఆరోగ్యానికి కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నరేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ తునికి సులోచన,ఆశ బింగి అంబికా, మాధవి,గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**తుర్కపల్లి , ఆగస్టు 06**



తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త అయిన తన జీవితాన్ని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అంకితం చేశారని అన్నారు. ఆయన ఆశయాలను సాధించడమే మన అందరి బాధ్యత అని అన్నారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పనగట్ల సుదర్శన్ గౌడ్ ,ఆడిటర్ రామ్ నర్సయ్య, డైరెక్టర్లు సత్యనారాయణ, హనుమంతు నాయక్, సింగం శ్రీనివాస్ ,రాజు ,రవి, వినోద్ నాయక్, మహేష్ గౌడ్ ,సంఘం సిబ్బంది, సీఈఓ లు నారా రమేష్, బోరెడ్డి జనార్దన్ రెడ్డి ,సిబ్బంది భాగ్యమ్మ, స్వామి, నాయకులు బాలకృష్ణ ,సుగ్రీవ చారి పాల్గొన్నారు

## ఆచార్య జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

**-- కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్,ఆగస్టు,6,**

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయమని, భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతికుమార్, ఆర్ఐ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎఫ్ ఎఫ్ ఎస్, యాప్ ద్వారానే సబ్సిడీ ఎరువుల విక్రయాలు

**-- రైతులు కొత్త విధానానికి సహకరించాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్, ఆగస్టు 6 :**



ఆగస్టు 7 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ ఎఫ్ ఎస్, (ఫర్ మీ వర్క్ ఫర్టిలైజర్ సేల్ ) యాప్ ద్వారానే అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎన్పీకే తదితర అన్ని సబ్సిడీ ఎరువులు ఇకపై ఈ యాప్ ద్వారానే విక్రయించబడతాయని చెప్పారు. రైతులు ఎఫ్ ఎఫ్ ఎస్, యాప్‌లో నమోదు చేసుకుని, క్యూఆర్ కోడ్ ద్వారా ఎరువులు పొందాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 2,846 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం






**ఎన్టీఆర్ జిల్లా -- విజయవాడతేదీ: 06-08-2026**

ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ×జూూ, స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ (ూూూ), చిల్డ్రన్స్ హోమ్స్, విజయవాడలలో కాంట్రాక్టు/ఔట్‌సోర్సింగ్ విధానంలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి స్థానిక అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి షేక్ రుక్సానా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 42 సంవత్సరాల మధ్య వయస్సు గల స్థానిక మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళా అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిలో 5 సంవత్సరాలు, దివ్యాంగ మహిళా అభ్యర్థులకు 10 సంవత్సరాల సడలింపు వర్తిస్తుందని పేర్కొన్నారు. కౌన్సిలర్--1, డేటా ఎంట్రీ ఆపరేటర్--1, పార్ట్‌టైం డాక్టర్--1, ఆయా--4, ఎడ్యుకేటర్ (పార్ట్‌టైం)--2, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్/మ్యూజిక్ టీచర్ (పార్ట్‌టైం)--2, పీటీ ఇన్‌స్ట్రక్టర్ కమ్ యోగా టీచర్ (పార్ట్‌టైం)--2, హెల్పర్ (ఔట్‌సోర్సింగ్)-- దరఖాస్తుల స్వీకరణ 11-08-2026 నుండి 18-08-2026 సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు త్‌తీ.ఖజూ.న్ర్రశీజ.ఱఅ వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తిగా నింపి, అవసరమైన అన్ని ధ్రువపత్రాల నకళ్లను గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి కార్యాలయం, డోర్ నెం.31-4-29/ూ, గద్దె పూర్ణచంద్రరావు వీధి, మారుతీనగర్, 2వ లైన్, విజయవాడ--520004 చిరునామాలో 18-08-2026 సాయంత్రం 5.00 గంటలలోపు స్వయంగా సమర్పించాలని సూచించారు. పోస్టుల అర్హతలు, వేతనాలు, ఎంపిక విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్‌లో అందుబాటులో ఉన్నాయని జిల్లా స్త్రీ మరియు శిశు సాధికారత అధికారిణి షేక్ రుక్సానా బేగం తెలిపారు.

## ఒత్తిడిపై విజయం.. సేవల్లో నాణ్యతకు నాంది.!

**- విజయవంతంగా స్ట్రెస్ మేనేజ్‌మెంట్ 11వ సెషన్**

**ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: ఆగస్టు 06, 2026**



మానవ వనరుల అభివృద్ధి - ప్రత్యేక సామర్థ్య నిర్మాణ (కెపాసిటీ బిల్డింగ్) సెషన్లలో భాగంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. సైకాలజిస్టులు డా. జి.శంకర్ రావు, డా. టీఎస్ రావు, డా. బి.పవన్ కుమార్, డా. బి.నవితశ్రీ, డా. హరిత బృందం రోజువారీ విధుల నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఉద్యోగ జీవితంలో ఒత్తిడి సహజమైనదే అయినప్పటికీ, దానిని సమర్థవంతంగా నిర్వహించుకోవడం ద్వారా వ్యక్తిగత పనితీరుతో పాటు ప్రజలకు అందించే సేవల నాణ్యతను కూడా గణనీయంగా మెరుగుపరచవచ్చని నిపుణులు పేర్కొన్నారు. ఆకస్మిక పరిస్థితుల్లో ఆందోళనకు గురికాకుండా పనులకు ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించడం, సమయానుకూలంగా విరామాలు తీసుకోవడం, సానుకూల దృక్పథాన్ని అలవరచుకోవడం, అవసరమైనప్పుడు మానసిక ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా ఒత్తిడిని సమర్థంగా అధిగమించవచ్చని వివరించారు. ఒత్తిడి లక్షణాలను ముందుగానే గుర్తించి వాటికి తగిన పరిష్కారాలను అనుసరించడం, సీనియర్ల సూచనలను విమర్శగా కాకుండా పనితీరును మెరుగుపరచుకునే అవకాశంగా స్వీకరించడం ఉద్యోగుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. సమతుల్య ఆలోచన, సమర్థ సమయ నిర్వహణ, సానుకూల దృక్పథమే ఒత్తిడి రహిత పని సంస్కృతికి, నాణ్యమైన ప్రజాసేవలకు బలమైన పునాదులని పేర్కొన్నారు. సిబ్బందిలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పనితీరు, సమస్య పరిష్కార నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, డిజిటల్ స్కిల్స్ తదితరాలను పెంపొందించడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారి దిశానిర్దేశంతో ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మొత్తం 50 స్వర్ణగ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులు, సమన్వయకర్త జి.జ్యోతి పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈలకు రుణ ప్రక్రియ సులభతరం చేయండి

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**- సచివాలయంలో బ్యాంకర్లు, ఎంఎస్ఎంఈ అసోసియేషన్ల సమావేశం**



**అమరావతి, ఆగస్టు 6 :** ఎంఎస్ఎంఈలకు రుణ ప్రక్రియ సులభతరం చేయాలని బ్యాంకర్లకు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. గురువారం మంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, ఎంఎస్ఎంఈ అసోసియేషన్లతో సెక్రటేరియట్‌లోని 5వ బ్లాక్‌లోని కాన్ఫరెన్స్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో ఎంఎస్ఎంఈల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని వారికి రుణ ప్రక్రియ సులభతరం చేయాలన్నారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు గారు బ్యాంకు అధికారులతో చర్చించి ఎస్ఎల్‌బీఎస్‌లో చెప్పిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారి లక్ష్యానికి అనుగుణంగానే ఈ రోజు ఈ సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఎంఎస్ఈ సీడీపీ, పీఎంఈజీపీ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఏపీ క్లస్టర్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఏపీ చీఫ్ మినిస్టర్ ఎంటర్ ప్రెన్యూర్ ప్రోగ్రామ్ అమలు చేసేందుకు వివిధ బ్యాంకర్ల సహాయ సహకారాలు కోరుతున్నామని మంత్రి తెలిపారు. రుణాలను సీజీటీఎంఎస్ఈ ( క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ ) లో కవర్ చేయడంలో మన రాష్ట్రం దేశంలోనే 4వ స్థానంలో ఉందని.. దీనిని గౌరవ ముఖ్యమంత్రి కోరిక మేరకు మొదటి స్థానంలోకి తీసుకువచ్చేందుకు బ్యాంకర్లు సహకారం అందించాలని మంత్రి కోరారు. ఎంఎస్ఎంఈ అధారిత అసోసియేషన్ల సందేహాలను బ్యాంకర్లు నివృత్తి చేసి.. బ్యాంకు ద్వారా లభ్యమయ్యే సదుపాయాలు వారికి వివరించారు. ఎంఎస్ఎంఈ ఔత్సాహికులకు రుణం దరఖాస్తు కోసం ప్రభుత్వం యూనీఫైడ్ పోర్టల్ తయారు చేసి వాళ్లకు అందుబాటులోకి తీసుకురావాలని ఇండస్ట్రీస్ సెక్రటరీకి మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ శ్రీధర్‌బాబు, ఇండస్ట్రీస్ సెక్రటరీ డాక్టర్ ఎన్. యువరాజ్, ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వమనోహరన్, ఏపీ ఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ సుధాకర్, ఎంఎస్ఎంఈ జాయింట్ డైరెక్టర్ విజయరత్నంతో పాటు ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, క్రెడాయ్ జీవీస్ మోహన్‌రావు, ఫుడ్ ప్రాసెసింగ్ సాంబశివరావు, రాజశేఖర్, కోవై రాధిక, ఏపీ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్ సెక్రటరీ యూఎం. కుమార్, వివిధ రాష్ట్ర స్థాయి బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట నుండి దేశాయి బీడీ కంపెనీ తరలించవద్దు...

**- మూడవరోజు రిలే నిరాహార దీక్షలో బీడీ కార్మికులు...**







**జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 6**

కేంద్రంలోని దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం దుద్దెడకు తరలిస్తున్న కంపెనీ విరమించుకోవాలని...దేశాయి బీడీ కార్మికుల రిలే నిరాహార దీక్ష గురువారము మూడవ రోజు... దేశాయి బీడీ కంపెనీ ముందు బైఠాయించారు. గత 30 సంవత్సరాల క్రితం ఇందులో ఉపాధి పొందుతున్న కార్మికులు ఉపాధి కోల్పోతున్న సందర్భంగా... రిలే నిరాహార దీక్షని కొనసాగిస్తాం, అవసరం అయితే ఆమరణ నిరాహార దీక్ష చేయడం కూడా సిద్ధమని కార్మికులు తెలిపారు. ఇందులో సుమారు 1000 కుటుంబాలు జీవనోపాధిని కోల్పోతున్నాయి, దేశాయి బీడీ కంపెనీ తీసివేయడం వల్ల బీడీ కార్మిక కుటుంబాలు రోడ్డుపాలయ్యే పరిస్థితి ఏర్పడనున్నది. యజమాన్యం ఇప్పటికైనా స్పందించి సరైన నిర్ణయం తీసుకోకుంటే ఆమరణ నిరాహార దీక్షచేయడానికి బీడీ కార్మికులం అంత సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



# ఆసియాలో బెస్ట్ టెస్ట్ కెప్టెన్ కోహ్లీ..

క్రికెట్‌లో టెస్టు ఫార్మాట్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. వన్డే, టీ20లతో పోలిస్తే టెస్టుల్లో మ్యాచులు గెలవడం భిన్నం. ఆట సాగే ఐదు రోజులు ఆధిపత్యం చలాయించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఒక్కోసారి ఒక సెషన్ ఆట గమనాన్నే మార్చేస్తుంది. అయితే కొందరు సారథులు మాత్రం.. జట్టుకు వరుసగా విజయాలు అందిస్తూ రికార్డులు క్రియేట్ చేశారు. వెస్టిండీస్‌తో రెండో టెస్టులో గెలవడం ద్వారా పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్.. తన జట్టును 8 వరుస ఓటముల తర్వాత విదేశీ గడ్డపై టెస్టు మ్యాచులో గెలిపించాడు. ఈ జాబితాను పరిశీలిస్తే, భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లీ నేతృత్వంలో టీమిండియా ఏకంగా 40 టెస్టు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. దీంతో రన్ మెషిన్.. ఆసియాలోనే అత్యంత విజవంతమైన సారథిగా నిలిచాడు. ఈ లిస్ట్‌లో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 27 విజయాలతో రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మిస్బా-ఉల్-హక్ 26 విజయాలతో మూడో స్థానంలో నిలవగా, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 21 విజయాలతో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆ తర్వాత శ్రీలంక దిగ్గజాలు సనత్ జయసూర్య (18), మహేల జయవర్ధనే (18) సంయుక్తంగా తదుపరి స్థానాల్లో ఉన్నారు.ఇక టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సారథ్యంలో భారత్.. 12 టెస్టు మ్యాచులలో విజయం సాధించింది.

# వన్డే వరల్డ్ కప్ రేసులో భువీ, షమీ





టీమిండియా సీనియర్ పేసర్లు భువనేశ్వర్ కుమార్ , మహమ్మద్ షమీలు 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకుంటారా అనే విషయంపై జోరుగా చర్చ జరుగుతోంది. కొందరు వారికి ఆ సామర్థ్యం ఉందని పేర్కొంటున్నారు. మరికొందరేమో అది సాధ్యం కాదని పేర్కొంటున్నారు. తాజాగా ఇదే విషయంపై టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా మాట్లాడాడు. వన్డే ప్రపంచకప్ ప్రణాళికల్లో భాగం కావాలంటే వీరిద్దరూ రంజీ ట్రోఫీ వంటి సుదీర్ఘ ఫార్మాట్లు ఆడటం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌లో ఆర్సీబీ విజయాలో భువీ కీలక పాత్ర పోషించినప్పటికీ, కేవలం టీ20లలో 4 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా వన్డే ప్రపంచకప్‌కు సిద్ధం కావడం సాధ్యపడదన్నాడు.భువనేశ్వర్ జనవరి 2024 నుంచి ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు, అలాగే డిసెంబర్ 2023 నుంచి లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడలేదని చోప్రా గుర్తు చేశాడు. వన్డే క్రికెట్‌లో మ్యాచ్‌కు 10 ఓవర్లు బౌలింగ్ చేయడంతో పాటు 50 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేయాల్సి ఉంటుందని చెప్పాడు. అందుకు తగిన ఫిట్‌నెస్ సాధించాలంటే రంజీ మ్యాచ్‌లు ఆడటం తప్పనిసరి అని విశ్లేషించాడు. బీసీసీఐ సెలెక్టర్లు భువీని వరల్డ్ కప్ రేసులో ఉంచాలనుకుంటే, ఇప్పటి నుంచే అతడిని జట్టులోకి తీసుకుని వరుస సిరీస్‌లలో అవకాశం ఇవ్వాలని సూచించాడు. మరోవైపు, మహమ్మద్ షమీ పరిస్థితి భువీ కంటే కాస్త మెరుగ్గా ఉందని చోప్రా పేర్కొన్నాడు. షమీ ఇటీవలే రంజీ ట్రోఫీలో పాల్గొని 37 వికెట్లు పడగొట్టాడని, త్వరలో దులీప్ ట్రోఫీలో కూడా ఆడనున్నందున అతనికి ఫిట్‌నెస్ పరంగా మెరుగైన అవకాశం ఉందని చెప్పాడ. అయినప్పటికీ, ఐపీఎల్‌లో వ్యక్తిగత ప్రదర్శనల విషయానికి వస్తే షమీ కంటే భువనేశ్వర్ కుమారే కొంత ముందంజలో ఉన్నాడని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. రాబోయే వెస్టిండీస్ వన్డే సిరీస్ ద్వారా టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచనలపై స్పష్టత వస్తుందని ఆకాశ్ చోప్రా అన్నాడు. సెలెక్టర్లు ఈ ఇద్దరిలో ఒకరిని మాత్రమే ఎంపిక చేసే అవకాశం ఉందని, అసలు ఇద్దరినీ తీసుకోకపోతే వారి కెరీర్ ముగిసినట్లేనని వివరించాడు. కాగా, భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరిగా జనవరి 2022లో వన్డే ఆడగా, షమీ చివరిసారిగా గతేడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించాడు.

# ఐదుగురు ఆటగాళ్లను వదిలేయనున్న సీఎస్‌కే



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. పేలవమైన ఆటతీరుతో 14 మ్యాచ్‌ల్లో 6 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. ఆటగాళ్ల గాయాలు.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గైర్హాజరీతో పాటు ఓవర్‌సీస్ ఆటగాళ్ల వైఫల్యం సీఎస్‌కే పతనాన్ని శాసించింది. బౌలింగ్ వైఫల్యం కూడా జట్టు ఓటములకు కారణమైంది.ఈ క్రమంలోనే వచ్చే సీజన్‌కు ఈ బలహీనతల్లేని బలమైన జట్టును సిద్ధం చేయడంపై సీఎస్ ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2027 మినీ వేలం ఈ ఏడాది నవంబర్‌లో లేదా డిసెంబర్ తొలి వారంలో జరిగే అవకాశం ఉంది. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను సీఎస్‌కే వదిలేయాలనుకుంటుంది. ముఖ్యంగా ఐదుగురు ఆటగాళ్లను సీఎస్‌కే రిలీజ్ చేయనుంది.ఐపీఎల్ 2027 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? లేదా? అనేదానిపై క్లారిటీ లేదు. అటు ఫ్రాంచైజీ కానీ ఇటు ధోనీ కానీ స్పష్టత ఇవ్వలేదు. మోకాలి గాయం కారణంగా ఐపీఎల్ 2026 సీజన్‌లో ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ప్రస్తుతం ధోనీ వయసు 45 ఏళ్ల. వచ్చే ఏడాది అతను ఆడటం కష్టంగానే కనిపిస్తోంది. సీఎస్‌కే మెంటార్‌గా ధోనీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అదే జరిగితే.. సీఎస్‌కే రిలీజ్ లిస్ట్‌లో ధోనీ పేరు ముందువరుసలో ఉండనుంది.బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబేకు సీఎస్‌కే ఉద్వాసన పలకవచ్చు. హార్దిక్ పాండ్యా కోసం సీఎస్‌కే తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ట్రేడ్ డీల్ కోసం చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్ కోసం శివమ్ దూబేను వదులుకునేందుకు సీఎస్‌కే సుముఖత వ్యక్తం చేసినట్లు కూడా తెలిసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శివమ్ దూబే ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. 13 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేసినా.. బౌలింగ్‌లో 5 ఓవర్లు మాత్రమే వేసి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఆల్‌రౌండర్ పాత్రను సరిగ్గా పోషించడం లేదు.తరుచూ గాయాలతో ఇబ్బంది పడే ఖలీల్ అహ్మద్‌కు కూడా సీఎస్‌కే గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై ఓటములకు ఖలీల్ అహ్మద్ ప్రధాన కారణమయ్యాడు. గాయంతో సీజన్ మధ్యలోనే తప్పుకున్న అతను ఐదు మ్యాచ్‌లు 8.60 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఇండియన్ పేసర్‌ను తీసుకోవాలనే ఉద్దేశంలో సీఎస్‌కే ఉంది.రూ.14.20 కోట్ల భారీ ధరతో జట్టులోకి వచ్చిన ఈ యువ ఆల్‌రౌండర్ అంచనాలను అందుకోలేకపోయాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 6 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 45 సగటుతో 90 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో 2 ఓవర్లు వేసి 12.50 ఎనామీతో పరుగులిచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి ఇండియన్ ఆల్‌రౌండర్‌ను కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది. ఈ సౌతాఫ్రికా యువ బ్యాటర్‌ను కూడా సీఎస్‌కే వదిలేయనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన బ్రెవిస్ 18.88 సగటుతో 151 పరుగులే చేశాడు. అతని వైఫల్యం జట్టు పతనాన్ని శాసించింది. ముఖ్యంగా మిడిలార్డర్‌ను బలహీనంగా మార్చింది. ఈ క్రమంలోనే అతన్ని వేలంలోకి వదిలేసి కత్తిలాంటి ఓవర్‌సీస్ ఆటగాడిని కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది.



# శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయం

శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. సరిగ్గా వామప్ మ్యాచ్‌కు ముందు రోజు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయమైంది. నెట్ సెషన్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా.. శుభ్‌మన్ గిల్ బొటన వేలికి బంతి బలంగా తాకింది. దాంతో నొప్పితో శుభ్‌మన్ గిల్ విలవిలాడాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను ఆపేసి ఫిజియోల సాయంతో ప్రథమ చికిత్స చేయించుకున్నాడు.సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా రెడ్ బాల్ ఫార్మాట్‌కు సిద్దమైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2027లో భాగంగా రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లింది. మంగళవారమే అక్కడికి చేరుకున్న భారత్.. బుధవారమే తమ సన్నహకాలను ప్రారంభించింది. గురువారం నెట్ సెన్సేషన్‌లో శుభ్‌మన్ గిల్ తీవ్రంగా బ్యాటింగ్ సాధాన చేశాడు. అయితే బొటన వేలికి గాయం కావడంతో మెడికల్ సాయం తీసుకున్నాడు. శుభ్‌మన్ గిల్ గాయం పెద్దదా? చిన్నదా? అనేది తెలియాల్సి ఉంది.ఇప్పటికే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఈ పర్యటనకు దూరమయ్యారు. సాయి సుదర్శన్ ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో దేశవాళీ పేస్ సెన్సేషన్ అకిబ్ నబీకి తొలిసారి టీమిండియా పిలుపు దక్కింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో సరాన్ష్ జైన్ జట్టులోకి వచ్చాడు. శుక్రవారం నుంచి శ్రీలంక ఎలెవన్‌తో కొలంబో వేదికగా భారత జట్టు మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఈ సన్నాహక మ్యాచ్‌కు గిల్ దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆగస్ట్ 15 నుంచి తొలి టెస్ట్ ప్రారంభం కానుండగా.. ఆగస్ట్ 23 నుంచి రెండో టెస్ట్ జరగనుంది. ఈ రెండు టెస్టుల సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే..ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు ముఖ్యం. శుభ్‌మన్ గిల్ దూరమైతే భారత విజయవకాశాలపై ప్రభావం పడనుంది. ప్రస్తుతం జట్టులో అత్యంత నిలకడగా టెస్టుల్లో రాణించే ఏకైక బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మాత్రమే.

# వాలీబాల్ అభివృద్ధికి బ్లాక్‌హాక్స్ ప్రణాళిక

విజయవాడ : జాతీయ స్థాయిలో నాణ్యమైన వాలీబాల్ క్రీడాకారులను తయారు చేసేందుకు పీవీఎల్ ఓపెన్ ట్రయల్స్, అండర్-21 ఆటగాళ్ల సెలక్షన్స్‌తో పీవీఎల్ ఫ్రాంఛైజీ హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ముందుకొచ్చింది. గురువారం విజయవాడలోని వీఆర్ సిద్ధార్థ యూనివర్సిటీలో నిర్వహించిన ట్రయల్స్‌కు అండర్-21 విభాగంలో 105 మంది, పీవీఎల్ ఓపెన్ విభాగంలో 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఓపెన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈనెల 17న గోవాలో జరిగే ఆటగాళ్ల వేలం జాబితాలో చేర్చనున్నారు. పీవీఎల్ ఓపెన్ ట్రయల్స్ ప్రారంభోత్సవానికి ఏపీ క్రీడా శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్, శాప్ ఛైర్మన్ ఎ.రవి నాయుడు , కెఎస్‌జి వ్యవస్థాపకుడు, హైదరాబాద్ బ్లాక్ హాక్స్ యజమాని అభిషేక్ రెడ్డి కంకణాల, వాలీబాల్ క్రీడాకారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చకచకా రాకా మూవీ షూటింగ్





## మెటర్నిటీ బ్రేక్‌లో దీపికా పడుకొణె

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నిటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నిటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎ÷–లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పడుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పడుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

-------------

# నవంబర్ 6న రామాయణ విడుదల

### అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం




నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.

### 'వారణాసి'కి తప్పని లీకుల బెడద..

# భారీ యాక్షన్ క్లిప్ లీక్!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వారణాసి'. ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సన్నివేశం తాలూకు వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో లీకైంది. ఆగస్టు 8న మహేశ్ బాబు పుట్టినరోజుకు కొద్దిరోజుల ముందే ఈ వీడియో బయటకు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వారణాసి ఘాట్స్‌లో చిత్రీకరించిన ఈ సన్నివేశంలో మహేశ్ బాబు రక్తసిక్తమైన రూపంలో కనిపిస్తున్నారు. ఈ వీడియో ఫుటేజ్ చూసి అభిమానులు ఒకవైపు ఉత్సాహంతో ఊగిపోతూనే, మరోవైపు భద్రతా వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ వీడియో క్లిప్ అసలైనదేనా? కాదా? అనే విషయంపై చిత్రబృందం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్టుకు లీకుల బెడద ఇదే మొదటిసారి కాదు. గతంలో సినిమా సెట్స్‌కు సంబంధించిన ఫొటోలు, కీలకపాత్రధారి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్, చివరికి అనౌన్స్‌మెంట్ మెటీరియల్‌కు సంబంధించిన భాగాలు కూడా అధికారిక ప్రకటనకు ముందే ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యాయి. తాజా లీక్‌తో ఈ సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. సెట్‌లో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అభిమానులు కోరుతున్నారు. రాజమౌళితో మహేశ్ బాబు చేస్తున్న ఈ తొలి చిత్రం ఒక గ్లోబ్-స్పానింగ్ అడ్వెంచర్‌గా ఉండబోతోంది. ఇందులో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవిత్ర నగరం కాశీలో ప్రారంభమయ్యే ఈ కథ, టైమ్ ట్రావెల్ నేపథ్యంతో అంటార్కిటికా, ఆఫ్రికా, ప్రాచీన రోమ్ వంటి ప్రాంతాలకు సాగుతుందని రాజమౌళి గతంలోనే వెల్లడించారు. ఇప్పటికే సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయినట్లు సమాచారం. ప్రధాన యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కూడా ముగిసింది. కీలక భాగాలను ఐమ్యాక్స్ కెమెరాలతో చిత్రీకరిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం చిత్రీకరణ, పోస్ట్-ప్రొడక్షన్ పనులను ఏకకాలంలో జరుపుతూ, 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# గత సినిమాలతో గుణపాఠం నేర్చుకున్నా

### ప్రేక్షకులు ఆదరించే కథలకు ప్రాధాన్యం ఇస్తా: వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన వరుస ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన గత సినిమాల పరాజయాలపై వరుణ్ తేజ్ ఎంతో నిజాయితీగా స్పందించారు. 'మట్కా', 'ఆపరేషన్ వాలెంటైన్', 'గాండీవధారి అర్జున' వంటి చిత్రాలు ఎందుకు ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయాయో తనదైన విశ్లేషణ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన 'మట్కా' సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో పెద్దగా ఆసక్తి కనిపించలేదని వరుణ్ తెలిపారు. ట్రైలర్ విడుదలైన తర్వాత వచ్చిన స్పందన చూసి, తన నుంచి ప్రేక్షకులు అలాంటి సీరియస్ కథలను ఆశించడం లేదనే విషయం అర్థమైందన్నారు. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే స్థాయిలో లేకపోవడం కూడా పరాజయానికి ప్రధాన కారణమని ఆయన అంగీకరించారు. రొటీన్‌కు భిన్నంగా కొత్త తరహా సినిమాలు చేయాలనే ఉద్దేశంతో 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి చిత్రాలు చేశానని వరుణ్ చెప్పారు. అయితే ఆ సినిమాలు కేవలం ఒక వర్గం ప్రేక్షకులకు మాత్రమే నచ్చాయని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయని వెల్లడించారు. ఒక సినిమా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కలిసి చూసి ఎంజాయ్ చేయగలిగేలా ఉండాలి. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే ముందుగా వినోదాన్నే ఆశిస్తారు. ఆ బేసిక్ పాయింట్‌ను నేను మిస్ అయ్యాను అని వరుణ్ తేజ్ అన్నారు.

గత వైఫల్యాలు తనకు విలువైన పాఠాలు నేర్పాయని, ఇకపై వినోదానికి పెద్దపీట వేసే కథలను ఎంచుకుంటానని చెప్పారు. తన కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని వరుణ్ తేజ్ ధీమా వ్యక్తం చేశారు.





# కింగ్ జాకీ క్వీన్.. మూవీపై ఆసక్తికర అంశం

### అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం రాసిన కథగా ప్రచారం

ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ..

దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళ్లుగా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాతో మరో ఆసక్తికర అంశం కూడా ఉంది. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోదరుడు శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. తొలి చిత్రంతోనే పీరియాడిక్ క్రైమ్ డ్రామా వంటి విభిన్న కథను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇక హీరో దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తుండగా, యుక్తి తరేజా కథానాయికగా కనిపించనున్నారు.

# ది ప్యారడైజ్ టీజర్ రిలీజ్..

### ఊర మాస్ లుక్ లో విశ్వరూపం చూపించిన నాని!



నాచురల్ స్టార్ నాని, మాస్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి కల్ట్ బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి తాజాగా అదిరిపోయే టీజర్ విడుదలైంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో నెవర్ బిఫోర్ లుక్‌తో విశ్వరూపం చూపించారు. ప్రచార చిత్రం చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద పెద్ద జాతరే జరగబోతోందని అర్థమవుతోంది... విడుదలైన టీజర్ మామూలుగా లేదు. 1980ల కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో, సమాజంలో అణచివేతకు గురైన వర్గం తమ ఉనికి కోసం చేసే పోరాటానికి నాయకుడిగా నాని కనిపిస్తున్నారు. "ఈ దేశం ఎవరిది? ఈ జాగా ఎవరిది?" అంటూ కత్తులు పట్టుకుని నాని అరిచే అరుపులు మాస్ ఆడియన్స్‌కు ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక కండలు తిరిగిన దేహంతో, జడల జుట్టుతో నాని ఇంటెన్స్ అవతార్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. టీజర్‌కి బిగ్గెస్ట్ హైలైట్ మాత్రం ఆ చివర్లో నాని చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్. "ఇరుగు దృష్టి, పొరుగు దృష్టి.. నల్లి గుట్లోన్ దృష్టి, బెదురు గుట్లోన్ దృష్టి..చెడు చూపులన్నీ పోవాలి అన్నీ దూరం కావాలిథూ థూ థూ!అంటూ నాని చెప్పిన తీరు థియేటర్స్ లో పూనకాలు పుట్టించేలా వుంది. ఇక ఆ కలెక్షన్ కింగ్ మోహన్ బాబు గారి స్టైల్, డైలాగ్ చెప్పే ఎలాంటి బేస్ ఉంటుందో, సేమ్ అదే వైబ్‌తో నాని థియేటర్లలో దద్దరిల్లేలా చేశారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com